

పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 1 సంచిక :306 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | మంగళవారం 10 నవంబర్ 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :306 PAGES :8 | EDITOR : G. A. RAO (ANAND GANTYADA) | PUBLISHED : TIRUPATI | TUE 10 NOVEMBER 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

మేం ప్రజలను నమ్ముకున్నాం..

వాళ్లు నేరాలను నమ్ముకున్నారు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపిన సీఎం
- తమ సుపరిపాలన, అభివృద్ధి పనులకే ఈ విజయం నిదర్శనమని వెల్లడి
- గొడ్డలి పార్టీ హింసా రాజకీయాలను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని విమర్శ
- ఎన్నికలను అడ్డుకునేందుకు విపక్షం చేసిన కుట్రలను సుప్రీంకోర్టు తిప్పికొట్టిందన్న సీఎం
- తుపానుల సమయంలోనూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చామన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయం తమ సుపరిపాలనకు, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తూ, భరోసా ఇస్తున్న తమ ప్రభుత్వానికే ప్రజలు మద్దతుగా నిలిచారని, రాజకీయ పార్టీకి ఇంతకంటే పెద్ద రివార్డు ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మార్కాపురంలో 21కి 21, అనకాపల్లిలో 24కి 24 జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. విశాఖ మేయర్ స్థానాన్ని 2.50 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో కట్టబెట్టారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే వారు అండగా ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి" అని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల వల్లే ఈ విజయం సాధ్యమైందని చంద్రబాబు వివరించారు. "సీమ కరవుకు చెక్ పెట్టేలా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, మళ్లీ తొలిదశను ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చింది మేమే. పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్లాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర ఆకాంక్షలకు రెక్కలు

- మిగతా 2లో

ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం..
ఇది సుపరిపాలనకు దక్కిన గౌరవం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం
- ఇది తన ప్రభుత్వ సుపరిపాలనకు లభించిన ఆమోదమన్న సీఎం చంద్రబాబు
- 2024 సాధారణ ఎన్నికల కంటే ఇప్పుడు ఆదరణ మరింత పెరిగిందని వెల్లడి
- అనేక జిల్లాల్లో వైసీపీకి ప్రజా మద్దతు పూర్తిగా కరవైందని వ్యాఖ్య

- మిగతా 2లో



ఉద్యోగులకు గుడ్ న్యూస్..

సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్పు.. ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ

- పాత పెన్షన్ విధానానికి మారే మార్గదర్శకాలు ఖరారు
- ఏపీ ఉద్యోగులకు ఓపీఎస్ అవకాశం.. జీవో విడుదల
- డిసెంబర్ 31 వరకు దరఖాస్తుకు గడువు

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోని అర్హులైన ఉద్యోగులు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)లోకి మారేందుకు అవసరమైన సమగ్ర విధివిధానాలను ఖరారు చేస్తూ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నంబర్ 158ను జారీ చేసింది. అర్హత కలిగిన ఉద్యోగులు ఒకేసారి తమ ఆప్షన్ (వన్-టైమ్ ఆప్షన్) నమోదు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మార్గదర్శకాలను అధికారికంగా విడుదల చేసింది. ఈ నిర్ణయంతో 2004 సెప్టెంబర్ 1కి ముందు ఉద్యోగ

- మిగతా 2లో

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు

- గుంటూరు జైల్లో లేళ్ల అప్పిరెడ్డిని ములాఖత్‌లో పరామర్శించిన అంబటి రాంబాబు
- కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మాజీ మంత్రి ఆరోపణ
- చిన్న ఘటనను అడ్డం పెట్టుకుని కుట్రపూరితంగా జైలుకు పంపారని మండిపాటు

- మిగతా 2లో



రూ.500 నోట్లను రద్దు చేయాలి..



పెద్ద నోట్ల అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చిన చంద్రబాబు

- రూ.100, రూ.200 నోట్లను మాత్రమే చలామణిలో ఉంచాలన్న చంద్రబాబు
- పెద్ద నోట్ల రద్దు, డిజిటల్ లావాదేవీల పెంపుతోనే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని స్పష్టీకరణ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓట్ల శాతం పెరిగిందని వెల్లడి
- 2024 ఎన్నికల కంటే 3.6 శాతం పెరిగి 58.9 శాతానికి చేరిందన్న సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 575 స్థానాలను కూటమి గెలుచుకుందని వెల్లడి
- 100 మున్సిపల్ మేయర్, చైర్‌పర్సన్ స్థానాల్లో కూటమి 94 స్థానాలను కైవసం చేసుకుందని వివరణ

- మిగతా 2లో



ఇరాన్‌పై దాడులు ఉండకపోవచ్చు

పెన్ పవర్ డెస్క్: మధ్యంతర ఎన్నికల్లో ఓటమికి దారితీసిన పలు అంశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ పై మళ్లీ దాడులు పునఃప్రారంభించకపోవచ్చని తాజాగా చెప్పారు. ప్ర స్తుతం యుద్ధాన్ని ముగించేలా

- మిగతా 2లో

ప్రజల తీర్పును గౌరవిస్తాం.. బాధ్యతగా పనిచేయాలి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందన్న కేశినేని చిన్ని
- కూటమి నేతల పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని వ్యాఖ్య
- స్వల్ప తేడాతో ఓటమి ఎదురైనా ప్రజాతీర్పును గౌరవిస్తామని వ్యాఖ్య

- మిగతా 2లో

తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు.. అమల్లోకి



పెన్ పవర్ డెస్క్: క్యాన్సర్ నివారణ మందుల కనీస ధరలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. 1,364 క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలు తగ్గాయి. దీని వల్ల పేషంట్లకు ఏటా

- మిగతా 2లో



తమిళనాడులో దారుణం..

ఎస్సైని కొట్టి చంపిన యువకులు..

రూ.40 లక్షలు పరిహారం ప్రకటించిన సీఎం విజయ్

- తేని జిల్లాలో విధుల్లో ఉన్న ఎస్సై సెంథిల్ కుమార్‌పై మద్యం మత్తులో ఉన్న యువకుల దాడి
- ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ రోడ్డుపై రీల్స్ చేస్తుండగా అడ్డుకున్నందుకు ఘాతుకం
- తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలోనే కుప్పకూలిన అధికారి
- నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు
- ఎస్సై కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించిన తమిళనాడు సీఎం విజయ్

- మిగతా 2లో

48 గంటలు కస్టడీలో ఉంటే ఆటోమేటిక్ సస్పెన్షన్..

ప్రభుత్వ ఉద్యోగులకు సుప్రీంకోర్టు కీలక హెచ్చరిక!



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వ ఉద్యోగులు క్రిమినల్ కేసుల్లో అరెస్టయి 48 గంటలకు మించి పోలీసు లేదా న్యాయస్థాన కస్టడీలో ఉంటే వారి సర్వీసుపై ప్రభావం పడనుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యేకంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయకపోయినా, నిబంధనల ప్రకారం ఉద్యోగి సస్పెండ్ అయినట్లుగానే పరిగణించాలని

- మిగతా 2లో

తెలంగాణలో జనగణనకు ముహూర్తం ఖరారు..

జనవరి 10 నుంచే కీలక ప్రక్రియ ప్రారంభం!



పెన్ పవర్ డెస్క్: తెలంగాణ ప్రజల ఇంటి తలుపు తట్టేం దుకు జనగణన అధికారులు సిద్ధమవు తున్నారు. రాష్ట్రంలో 2027 జనాభా లెక్కల

- మిగతా 2లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్..

జనవరిలో ప్రకటనకు ఈసీ కసరత్తు!

- యూపీ, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్‌లలో జరగనున్న ఎన్నికలు
- షెడ్యూల్ ప్రకటనకు ముందు రాష్ట్రాల్లో పర్యటించనున్న ఈసీ పూర్తిస్థాయి బెంచ్
- యూపీలో పలు దశల్లో, మిగతా రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్ అంచనా
- ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో డిప్యూటీ కమిషనర్ల స్థాయి పర్యటనలు పూర్తి

- మిగతా 2లో



పెన్ పవర్

మంగళవారం 10 నవంబర్ 2026



రెండున్నరేళ్ల అభివృద్ధికి దక్కింది

3.6 శాతం ఓట్లేనా?

కూటమి విజయోత్సవాల వెనుక ఆందోళన కలిగించే రాజకీయ లెక్కలు! ఓటమిలోనూ వైసీపీకి 33.56 శాతం ఓట్లు.. జగన్ ప్రభావం ఇంకా సజీవమేనా? గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీకి 39.7 శాతం మద్దతు.. అధికార పక్షానికి హెచ్చరికేనా? తటస్థ ఓటర్లు వైపు మార్చుకుంటే కూటమికి రాజకీయంగా కష్టకాలమే! ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తాజా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు అధికార ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించాయి. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకత్వాలు విజయోత్సవాల్లో మునిగితేలుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు తమ సుపరిపాలనకు పట్టం కట్టారని ప్రకటించారు. అయితే ఆయన వెల్లడించిన గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, విజయోత్సవాల మాటున అధికార కూటమి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన ప్రశ్నలు కూడా కనిపిస్తున్నాయి. 2024లో 55.3 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి, రెండున్నరేళ్ల పాలన తర్వాత స్థానిక ఎన్నికల్లో 58.9 శాతానికి చేరుకుంది. అంటే పెరుగుదల కేవలం 3.6 శాతం పాయింట్లు. మరోవైపు వైసీపీ ఓట్ల వాటా 39.81 నుంచి 33.56 శాతానికి తగ్గింది. ఈ లెక్కల్లో కూటమి అధిక్యం స్పష్టమే. కానీ అధికారానికి దూరమై, వరుస పరాజయాలను ఎదుర్కొంటున్న ప్రతిపక్షానికి ఇప్పటికీ మూడింట ఒక వంతుకు పైగా ఓట్ల వాటా ఉండటాన్ని రాజకీయంగా తేలికగా తీసుకోవచ్చా?

అభివృద్ధి ప్రచారం భారీగా.. ఓట్ల పెరుగుదల పరిమితంగానేనా? : అమరావతి నిర్మాణం, పోలవరం, రహదారులు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమ పథకాలు.. ఇలా ప్రతి అంశంలోనూ తమ ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోందని కూటమి నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ ప్రచారం అంతా ప్రజల్లో ఎంత మేరకు రాజకీయ మద్దతుగా మారిందనేది పరిశీలించాల్సిన అంశం. 3.6 శాతం పాయింట్ల పెరుగుదల చిన్నదేమీ కాదు. కానీ భారీ అభివృద్ధి జరుగుతోందన్న ప్రభుత్వ వాదనకు అనుగుణంగా ప్రజల సంతృప్తి పెరిగిందా? సంక్షేమ పథకాల ప్రయోజనాలు అన్ని వర్గాలకూ అందుతున్నాయా? యువత ఎదురుచూస్తున్న ఉద్యోగాలు, రైతులు ఆశిస్తున్న గిట్టుబాటు ధరలు, సామాన్యులపై ధరల భారం విషయంలో పరిస్థితి ఎలా ఉంది? అభివృద్ధి ప్రకటనల్లో కనిపించడం వేరు.. సామాన్యుడి జీవితంలో కనిపించడం వేరు. ఈ రెండింటి మధ్య అంతరాన్ని ప్రభుత్వం గుర్తించకపోతే నేటి విజయం రేపటి రాజకీయ భరోసాగా నిలుస్తుందని చెప్పలేం.

వైసీపీని సమాధి చేశామనుకుంటే పొరపాటే! : స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ భారీగా నష్టపోయిందన్నది వాస్తవం. అయితే ఆ పార్టీకి వచ్చిన 33.56 శాతం ఓట్లు కూడా రాజకీయంగా ప్రాధాన్యం కలిగినవే. ఇంకా ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ముఖ్యమంత్రి వెల్లడించిన గణాంకాల ప్రకారం జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి 39.7 శాతం ఓట్ల వాటా నమోదైంది. గ్రామీణ రాజకీయాల్లో ఆ పార్టీకి ఇప్పటికీ చెప్పుకోదగిన మద్దతు ఉందని ఈ సంఖ్య సూచిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత సంబంధాలు, గత సంక్షేమ పథకాల అనుభవాలు, స్థానిక నాయకుల ప్రభావం, జగన్ పట్ల కొందరు ఓటర్లలో కొనసాగుతున్న విశ్వాసం వైసీపీకి రాజకీయ పునాదిగా ఉండవచ్చు. అయితే ఈ మద్దతును పునరుద్ధరణగా మార్చుకోవడం ఆ పార్టీ నాయకత్వం ముందున్న సవాల్. ఓట్ల శాతం తగ్గిన వాస్తవాన్ని అంగీకరిస్తూనే, మిగిలిన ప్రజాబలాన్ని మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది.

జగన్ ప్రభావం ముగిసిందా.. లేక కొత్త పోరాటానికి పునాదా? : ఒక రాజకీయ నాయకుడి ప్రజాదరణను కేవలం అధికారంతోనే కొలవలేం. ఎన్నికల ఓటమి రాజకీయ ప్రయాణానికి ముగింపు కాదు. అదే సమయంలో గత విజయాలు భవిష్యత్తు గెలుపునకు హామీ కూడా కావు. జగన్ నాయకత్వంపై వైసీపీ కార్యకర్తల్లో కొనసాగుతున్న విశ్వాసం ఆ పార్టీకి అనుకూలమైన అంశం. అయితే కేడర్ విశ్వాసాన్ని సాధారణ ప్రజల మద్దతుగా మార్చడం అంత సులభం కాదు. ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటం, గ్రామస్థాయిలో పార్టీ పునర్వ్యవస్థీకరణ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం ద్వారా వైసీపీ తిరిగి బలపడేందుకు అవకాశాలున్నాయి. అధికార కూటమి విజయాలను చూసి జగన్ రాజకీయ భవిష్యత్తు ముగిసిందని ప్రకటించడం ఎంత తొందరపాటో, వైసీపీ తన పాత ఓటు బ్యాంకు యథాతథంగా ఉందని భావించడం కూడా అంతే పొరపాటు.

వైసీపీ కోల్పోయిన ఓట్లన్నీ కూటమికి రాలేదుగా! : రాజకీయ విశ్లేషణలో విస్మరించకూడని అంశమిది. వైసీపీ ఓట్ల వాటా 6.25 శాతం పాయింట్లు తగ్గగా, కూటమికి పెరిగింది 3.6 శాతం పాయింట్లు మాత్రమే. అంటే వైసీపీ నుంచి తగ్గిన మద్దతంతా కూటమికే చేరిందని చెప్పడానికి ఆధారాలు లేవు. ఇతర పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు లభించిన ఓట్లు, పోలింగ్ శాతం, కొత్త ఓటర్ల ప్రవేశం వంటి అంశాలను పరిశీలించాలి. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల స్వభావం వేరు. స్థానిక అభ్యర్థి వ్యక్తిగత పలుకుబడి, గ్రామ రాజకీయ సమీకరణాలు, అధికార పార్టీతో ఉండే ప్రయోజనాల అంచనాలు కూడా ఓటర్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఈ రెండు ఎన్నికల ఓట్ల శాతాలను నేరుగా పోల్చి మొత్తం ప్రజాభిప్రాయం మారిపోయిందని నిర్ధారించడం శాస్త్రీయ విశ్లేషణ కాదు.

తటస్థ ఓటర్లే రేపటి రాజకీయ నిర్ణేతలు! : రాజకీయ పార్టీలకు శాశ్వత ఓటర్లు కొందరుంటారు. కానీ ఎన్నికల ఫలితాలను నిర్ణయించడంలో తటస్థ ఓటర్ల పాత్ర అత్యంత కీలకం. ఈ వర్గం ప్రభుత్వ పనితీరు, జీవన వ్యయం, స్థానిక సమస్యలు, ఉపాధి అవకాశాలు, అభ్యర్థుల సామర్థ్యం ఆధారంగా అభిప్రాయం మార్చుకునే అవకాశం ఉంటుంది. 2024లో కూటమిని ఆదరించిన వారంతా శాశ్వత మద్దతుదారులని భావించలేం. అలాగే వైసీపీకి ఓటు వేసిన వారంతా తిరిగి అదే పార్టీని ఆదరిస్తారనీ చెప్పలేం. ప్రస్తుత ఎన్నికల్లో ఏ వర్గం ఎంత మేరకు ఎటువైపు మొగ్గుచూపిందో తేల్చేందుకు బూత్ స్థాయి గణాంకాలు, విశ్వసనీయ సర్వేలు అవసరం. కానీ తటస్థ ఓటర్ల మనోభావాల్లో మార్పు వస్తే ప్రస్తుత రాజకీయ సమీకరణాలు మారే అవకాశాన్ని ఎవరూ కొట్టిపారేయలేరు.విజయోత్సవాలే కాదు.. ప్రజల సమస్యలూ చూడాలి! : ఎన్నికల్లో గెలవడం రాజకీయ బలానికి నిదర్శనం. కానీ గెలిచినంత మాత్రాన ప్రజల సమస్యలన్నీ పరిష్కారమైపోయినట్లు కాదు. కూటమి నాయకత్వం విజయోత్సాహంతోపాటు ప్రజల అసంతృప్తికి దారితీసే సమస్యలపైనా దృష్టి పెట్టాలి. వైసీపీ కూడా పరాజయాలకు కారణాలను నిజాయితీగా విశ్లేషించుకుని ప్రజల విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవాలి. నేటి ఎన్నికల తీర్పు కూటమికి అధికారం మీద పట్టును నిరూపించింది. అదే సమయంలో వైసీపీకి గణనీయమైన ప్రజామద్దతు ఇంకా మిగిలి ఉందని వెల్లడించింది. అధికార పక్షానికి అతివిశ్వాసం ప్రమాదకరం.. ప్రతిపక్షానికి నిరాశ అనవసరం. 3.6 శాతం పెరుగుదలతో కూటమి విజయాన్ని నమోదు చేసుకుంటే, 33.56 శాతం ఓట్లతో వైసీపీ తన రాజకీయ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ప్రజాస్వామ్యంలో నేటి విజయం శాశ్వతం కాదు.. నేటి ఓటమి అంతిమ తీర్పూ కాదు! ప్రజల మనసులు గెలుచుకున్నవారికే రేపటి అధికారం. ఇదే రాజకీయాల్లో ఎప్పటికీ మారని సత్యం!

తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు.. అమల్లోకి

- మొదటి పేజీ తరువాయి

రూ.3,540.38 కోట్లు ఆదా కానుంది. 670 బ్రాండ్ల ధరల్లో 50 శాతం కంటే ఎక్కువ తగ్గినట్లు కేంద్రం పేర్కొంది. ఎంఆర్‌పీలో అత్యధికంగా 96.45 శాతం తగ్గింపు ఉందని తెలిపింది .జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) సిఫార్సుల మేరకు 137 రకాల క్యాన్సర్ ఔషధాలపై ట్రేడ్ మార్జిన్లను పరిమితం చేసినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఇప్పటికే వెల్లడించింది. సవరించిన ఔషధ ధరల జాబితాలను రిటెయిలర్లు, డీలర్లు, ఆసుపత్రులు తమ ప్రాంగణాల్లో, వెబ్‌సైట్లలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులు పర్యవేక్షిస్తారు. ఎన్‌పీపీఏ వెబ్‌సైట్‌లో ధరలు చూసుకుని, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్ల (1800-111-255) ద్వారా వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఉద్యోగులకు గుడ్ న్యూస్..

- మొదటి పేజీ తరువాయి

నోటిఫికేషన్ విడుదలై, ఆ తేదీ తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం సర్వీసులో ఉన్నవారితో పాటు, అప్పటికే పదవీ విరమణ పొందినవారు, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా ఈ వెసులుబాటు వర్తిస్తుంది. దాదాపు 10,715 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు దీనివల్ల లబ్ధి చేకూరనుంది.ఓపీఎస్‌కు మారాలనుకునే అర్హులు 2026 డిసెంబర్ 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా తమ ఆప్షన్ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని 'నిధి' పోర్టల్ ద్వారానే నిర్వహిస్తారు. ఇందుకోసం ఉద్యోగులు తమ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్, ఎంపిక జాబితా, నియామక ఉత్తర్వులు, జాయినింగ్ ఆర్డర్ కాపీలను జతచేయాల్సి ఉంటుంది. ఓపీఎస్ ఎంచుకున్న ఉద్యోగులకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాను ప్రారంభిస్తారు.

రూ.500 నోట్లను రద్దు చేయాలి..

దేశంలో రూ.500 నోట్లను రద్దు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మరోసారి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో కేవలం రూ.100, రూ.200 విలువ కలిగిన కరెన్సీ నోట్లను మాత్రమే చలామణిలో కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి డిజిటల్ కరెన్సీపై సమర్పించిన నివేదికను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పెద్ద నోట్లను రద్దు చేయాలనే అంశంపై తాను నిరంతరం మాట్లాడుతుంటానని స్పష్టం చేశారు. "రూ.500, రూ.1,000, రూ.2,000 నోట్లను పూర్తిగా రద్దు చేయాలి. కేవలం రూ.100, రూ.200 నోట్లను మాత్రమే ఉంచాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దుతో నగదు వినియోగాన్ని నియంత్రించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం ద్వారా అవినీతిని సమర్థవంతంగా అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తే సంపద సృష్టి, పేదరిక నిర్మూలన కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు.ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి.. ధన బలాన్ని పూర్తిగా నియంత్రించగలిగిందని చంద్రబాబు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం కూటమి విజయాన్ని మాత్రమే కాకుండా మంచి పాలన, సామాజిక న్యాయం, నూతన నాయకత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయేకు ప్రజా మద్దతు మరింత పెరిగిందని ఆయన వివరించారు.పట్టణ స్థానిక సంస్థలు, పరిషత్ ఎన్నికలు రెండింటినీ కలిపి ఎన్డీయే కూటమికి 58.9 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన 55.3 శాతం ఓట్లతో పోలిస్తే ఇది 3.6 శాతం పెరిగిందన్నారు. ఇదే సమయంలో వైసీపీ ఓట్ల శాతం 39.81 శాతం నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, అంటే 6.25 శాతం తగ్గిందని చెప్పారు. ఫలితంగా స్థానిక సంస్థల పోరులో కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల తేడా 25.34 శాతంగా నమోదైందని వివరించారు.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 59.9 శాతం ఓట్లు సాధించగా, వైసీపీకి కేవలం 34.3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సీఎం తెలిపారు. పట్టణాల్లో కూటమి ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి 57.6 శాతం, వైసీపీకి 39.7 శాతం ఓట్లు దక్కగా.. కూటమి 87.5 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిందని చెప్పారు. కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల వ్యత్యాసం పట్టణాల్లో 25.6 శాతంగా, గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 659 జడ్పీటీసీ స్థానాల్లో కూటమి ఏకంగా 575 స్థానాలను కైవసం చేసుకుందని ముఖ్యమంత్రి చెప్పారు. మొత్తం 28 జిల్లాల్లో 27 జిల్లాల్లో కూటమి పూర్తి ఆధిపత్యం సాధించిందని, ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వైసీపీ అధిక జడ్పీటీసీ స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. ఏడు జిల్లాల్లో వైసీపీ ఒక్క జడ్పీటీసీ సీటును కూడా గెలవలేకపోయిందని వివరించారు. అలాగే, 9,818 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మండల పరిషత్ అధ్యక్ష పదవులు కూటమికే దక్కనున్నాయని తెలిపారు.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించిందని చంద్రబాబు పేర్కొన్నారు. మొత్తం 100 మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవుల్లో కూటమి 94 స్థానాలను గెలుచుకుంది. ఇందులో 13 మేయర్ స్థానాల్లో 12 స్థానాలు, 87 ఛైర్‌పర్సన్ స్థానాల్లో 82 స్థానాలు కూటమి ఖాతాలో పడ్డాయి. పార్టీల వారీగా చూస్తే తెలుగుదేశం పార్టీ 70, జనసేన 20, బీజేపీ 4 మేయర్/ఛైర్‌పర్సన్ స్థానాలను దక్కించుకున్నాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) గెలుచుకుంది. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కూటమి కౌన్సిల్ మెజారిటీ సాధించగా, 16 మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులనూ క్లీన్ స్వీప్ చేసింది. మరోవైపు, వైసీపీ కేవలం నాలుగు పట్టణ స్థానిక సంస్థలను, 558 వార్డులను మాత్రమే గెలుచుకుందని, 22 పట్టణాల్లో ఒక్క వార్డు కూడా గెలవలేకపోయిందని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం.. ఇది సుపరిపాలనకు దక్కిన గౌరవం

ఏపీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ ప్రభుత్వ సుపరిపాలనకు, రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "మంచి పరిపాలన మంచి రాజకీయాలకు దారితీస్తుంది (గుడ్ గవర్నెన్స్ లీడ్స్ టు గుడ్ పాలిటిక్స్)" అని తాను నిరంతరం విశ్వసిస్తానని, ఆ నమ్మకాన్ని ప్రజలు మరోసారి నిజం చేశారని అన్నారు.

2024 సాధారణ ఎన్నికలతో పోలిస్తే, స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజల ఆదరణ మరింతగా పెరిగిందని చంద్రబాబు విశ్లేషించారు. అదే సమయంలో వైసీపీని ప్రజలు మరింతగా తిరస్కరించారని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా, వర్గాలకు అతీతంగా ప్రజలంతా కూటమి వైపే నిలిచారని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా.. ప్రజలు కూటమికే మద్దతు పలికారని తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో

వైసీపీకి ప్రజా మద్దతు పూర్తిగా కరవైందని ఆయన పేర్కొన్నారు.తుపాన్ల వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిందని, తాము పడిన కష్టాన్ని ప్రజలు గుర్తించారని చంద్రబాబు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించారని అన్నారు. ఈ చారిత్రక విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ఆయన వినమ్రంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్.. జనవరిలో ప్రకటనకు ఈసీ కసరత్తు!

దేశంలో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తూ, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కసరత్తును ముమ్మరం చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను రానున్న జనవరిలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ప్రకటనకు ముందు, ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఈసీ పూర్తిస్థాయి బెంచ్ పర్యటించనుంది.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లతో కూడిన ఈ పూర్తిస్థాయి బెంచ్, నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్‌లో తమ పర్యటనలను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ పర్యటనల సందర్భంగా రాష్ట్రాల క్షేత్రస్థాయి పరిస్థితులను, ఎన్నికల సన్నద్ధతను సమీక్షిస్తారు. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డీజీపీలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో ఈసీ ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలను స్వీకరిస్తుంది.

ఇప్పటికే డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ (డీఈసీ) స్థాయి బృందాలు పలు రాష్ట్రాల్లో పర్యటించి సన్నాహక పనులను సమీక్షించాయి. పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో ఈ బృందాల పర్యటనలు పూర్తయ్యాయి. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఒక దఫా పర్యటన ముగియగా, మరో రెండు పర్యటనలు జరగాల్సి ఉంది. గోవాలో డీఈసీ బృందం ఇంకా పర్యటించలేదు. నవంబర్ నెలాఖరు నాటికి ఈ బృందాలు తమ నివేదికలను ఎన్నికల సంఘానికి సమర్పించనున్నాయి.

పోలింగ్‌ను ఎన్ని దశల్లో నిర్వహించాలనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని తెలుస్తోంది. అయితే, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్ వంటి చిన్న రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. జనాభా పరంగా, భౌగోళికంగా పెద్దదైన ఉత్తరప్రదేశ్‌లో మాత్రం బహుళ దశల్లో ఎన్నికలు నిర్వహించే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రాల్లో పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, అధికారుల అభిప్రాయాలను సమగ్రంగా విశ్లేషించిన తర్వాత, షెడ్యూల్ పై ఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది.

తమిళనాడులో దారుణం.. ఎస్సైని కొట్టి చంపిన యువకులు..

తమిళనాడులోని తేని జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న స్పెషల్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) సెంథిల్ కుమార్ దారుణ హత్యకు గురికావడం తీవ్ర కలకలం రేపింది. దీపావళి వేడుకల సమయంలో మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు చేసిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆయన కుటుంబానికి తమిళనాడు ప్రభుత్వం రూ.40 లక్షల ఆర్థిక సాయం ప్రకటించింది.ఈ విషాద ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబ సభ్యులకు, బంధువులకు మరియు సహచర పోలీసు సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అధికారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.తేని జిల్లాలోని సమాధర్మపురం ప్రాంతంలో ఆదివారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక యువకులు కొందరు ప్రధాన రహదారిని అడ్డుకుని, విచ్చలవిడిగా బాణసంచా కాలుస్తూ సోషల్ మీడియా రీల్స్ చిత్రీకరిస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అదే సమయంలో అటుగా వెళుతున్న ఎస్సై సెంథిల్ కుమార్ ఆ దృశ్యాన్ని గమనించి వెంటనే జోక్యం చేసుకున్నారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలని ఆ యువకులకు సూచించారు.

అయితే, సెంథిల్ కుమార్ హెచ్చరికలను ఆ యువకులు ఏమాత్రం పట్టించుకోలేదు. మరింత నిర్లక్ష్యంగా రోడ్డుపైనే టపాసులు కాలుస్తూ రచ్చ కొనసాగించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న

విషయాన్ని డాక్యుమెంట్ చేసేందుకు సెంథిల్ కుమార్ తన మొబైల్ ఫోన్‌లో వారి చర్యలను వీడియో తీయడం ప్రారంభించారు. ఇది చూసి ఆగ్రహానికి గురైన ఆ యువకులు ఒక్కసారిగా ఆయనపై దాడికి తెగబడ్డారు. మద్యం, ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్న ఆ ముఠా ఎస్సైపై తీవ్రస్థాయిలో దాడి చేసింది.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సెంథిల్ కుమార్ ఘటనా స్థలంలోనే కుప్పకూలిపోయారు. స్థానికులు వెంటనే ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న వెంటనే తేని ఎస్పీ ప్రవీణ్ గౌతమ్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తును పర్యవేక్షించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి ఆధారాలు సేకరించారు.

ఈ కేసులో ప్రమేయం ఉన్న నలుగురు నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ దాడిలో ఇంకా ఎవరైనా పాల్గొన్నారా అనే కోణంలో పోలీసులు విస్తృతంగా విచారణ జరుపుతున్నారు. పండుగ పూట శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ అధికారినే అత్యంత దారుణంగా కొట్టి చంపడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.

48 గంటలు కస్టడీలో ఉంటే ఆటోమేటిక్ సస్పెన్షన్..

- మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనినే 'డీమ్డ్ సస్పెన్షన్'గా వ్యవహరిస్తారు. ఈ నిబంధనలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని ధర్మాసనం సూచించింది.

లంచం కేసులో అరెస్ట్.. 15 రోజుల పాటు జైలులో

బీహార్‌లోని సమస్తీపూర్ సదర్ ఆస్పత్రిలో అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న విశ్వజీత్ సింగ్ రూ.4 వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక చట్టం కింద పట్టుబడ్డారు. అనంతరం పోలీసులు ఆయనను అరెస్ట్ చేయగా, సుమారు 15 రోజుల పాటు న్యాయస్థాన కస్టడీలో ఉండాల్సి వచ్చింది. 48 గంటలకు మించి కస్టడీలో ఉన్నందున నిబంధనల ప్రకారం ఆయనపై డీమ్డ్ సస్పెన్షన్ వర్తించింది.

తిరిగి అదే పోస్టులో నియామకంపై అభ్యంతరం

కస్టడీ నుంచి విడుదలైన తర్వాత ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేసి, తిరిగి అదే ఆస్పత్రిలో అదే బాధ్యతల్లో నియమించడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి విషయంలో సర్వీసు నిబంధనలను సరిగ్గా పాటించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ వ్యవహారాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బీహార్ ప్రభుత్వానికి సూచించింది.

ఏం చెబుతోంది డీమ్డ్ సస్పెన్షన్ నిబంధన?

కేంద్ర ప్రభుత్వ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్‌లోని రూల్ 10(2)(ఏ) ప్రకారం, క్రిమినల్ ఆరోపణలపై అరెస్టయిన ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా కస్టడీలో ఉంటే, అతను అరెస్టయిన తేదీ నుంచి సస్పెండ్ అయినట్లుగా పరిగణిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా మరో ఉత్తర్వు జారీ చేయాల్సిన అవసరం ఉండదు.

ప్రభుత్వ ఉద్యోగులకు కీలక హెచ్చరిక

ఈ పరిణామం ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనల అమలుపై మరోసారి చర్చకు దారితీసింది. అరెస్టు, కస్టడీ వంటి సందర్భాల్లో సంబంధిత అధికారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అయితే డీమ్డ్ సస్పెన్షన్ అనేది ఉద్యోగి దోషిగా తేలిపోయినట్లు కాదు. కేసు విచారణ, తదుపరి శాఖాపరమైన చర్యలు వేర్వేరు ప్రక్రియ

గుంటూరు, తెనాలి పట్టణాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేత

గుంటూరు, పెన్ పవర్,నవంబరు 9 :

గుంటూరు, తెనాలి పట్టణాలలో ఎన్నికల ప్రక్రియ పూర్తిఅయినందునఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులపై సంబంధిత అధికారులతో సోమవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లాకలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు, తెనాలి పట్టణాలు మినహా మిగతా ప్రాంతాల్లో ఎన్నికలప్రవర్తనానియమావళిఅమలులోఉంటుంద ని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతీ ఒక్కరూ పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నామనితెలిపారు.ఎన్నికలనిర్వహణకు నోటిఫికేషన్‌వచ్చినవెంటనేతదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



పెన్ పవర్
సెంట్రల్ అంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

సబ్ జైల్లో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని ములాఖాత్‌లో పరామర్శించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

గుంటూరు:పెన్ పవర్, నవంబర్, 9

గుంటూరు సబ్ జైల్లో ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని సోమవారం మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) ములాఖాత్‌లో పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ..ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై హత్య, అత్యాచారం కేసులు మినహా అన్ని కేసులు నమోదు చేశారని ఆరోపించారు. ఆరోజు డెడ్‌బాడీ దొరికిఉంటే హత్య కేసు కూడా పెట్టేవారని విమర్శించారు. అప్పిరెడ్డికి బెయిల్ తీసుకురావడానికి తాము ప్రయత్నాలు చేస్తున్నామని, అయితే కూటమి ప్రభుత్వం బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని అంబటి రాంబాబు ఆరోపించారు.

వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.



ప్రకృతి వైపరీత్యాలను తట్టుకున్న ప్రకృతి వ్యవసాయ పొలాలు

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

జిల్లాలో, అక్టోబర్ 28 మరియు నవంబరు 2 అర్ణబ్ మరియు మురాసు తుపానుల.. అకాల వర్షాలు.. దాదాపు అర్ణబ్ వాళ్ళ రెండు రోజులకి కలిపి 175 ఎం ఎం మరియు మురుసు ఒకరోజులోనే 120 ఎం ఎం వర్షాలు కురిసాయి ప్రతికూల వాతావరణ పరిస్థితులు.. ప్రకృతి వ్యవసాయ విధనంలో పండించిన పంటలు దృఢంగా భూమిని వేరువైవస్థ పట్టుకొని ఎంత పెద్ద గాలివాన తుఫాన్లు వచ్చినా ఎటువంటి నష్టంలేకుండా నిలబడ్డాయి. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగానికి భిన్నంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న అన్నదాసు నాగేశ్వరావు, ఛాయ నందవర్మ, వరి పంటలు తుపాను ప్రభావాన్ని తట్టుకుని బలంగా నిలబడాయి వారి పక్క రసాయన పద్ధతుల్లో చేస్తున్న శివనాగేశ్వరవు వరి పంట మొత్తంగా నేలమఠం అయ్యింది, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యాన్ని చాటుతోంది. ఒకే గ్రామంలో, ఒకే సమయంలో, ఒకే రకం వరి సాగు చేసిన రెండు పొలాలను పరిశీలించగా



ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో మెరుగైన ఫలితాలు కనిపించడం విశేషం, ఒకే వరి రకంతో సాగు చేసినప్పటికీ రెండు పొలాల్లో పంట ఎదుగుదలలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. రాజకుమారి రైతులకు తుఫాను ప్రభావిత వరి పంటల సంరక్షణకు పలు సూచనలు చేశారు. పొలాల్లో అధిక నీటిని బయటకు పంపేందుకు మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని, పుల్లటి మజ్జిగా, చేపల అమినో ఆమ్లం పిచికారీ చేయాలని, పంట దశలను బట్టి ఎకరాకు 200 లీటర్ల ద్రవజీవామృతం అందించాలని సూచించారు. ఈ దశలో పేడ--మూత్రం--ఇంగువ ద్రావణం, గింజ పాలుపోసుకునే దశలో సప్తధాన్యాంకుర కషాయం, ఆవు మూత్రం పిచికారీ ద్వారా గింజల నాణ్యత, బరువు మెరుగుపరచుకోవచ్చని వివరించారు. పంట నీట మునగడం లేదా నేలకొరగడం వంటి తప్పనిసరి పరిస్థితుల్లో సూచించిన 5 శాతం ఉప్పు ద్రావణాన్ని వినియోగించే విధానాన్ని తెలియజేశారు. అలాగే రాబోయే తుఫానును దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంట నష్టాన్ని తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన పొలాల్లో వరి, అరటి పైరు తుపాను ప్రభావాన్ని తట్టుకుని బలంగా నిలబడగా, రసాయన వ్యవసాయ క్షేత్రంతో పోలిస్తే పిలకల సంఖ్య కూడా రెట్టింపుగా ఉన్నట్లు మరియు అరటి పంటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో చాలా తక్కువ ఎఫెక్ట్ అయినట్టు ప్రాథమిక పరిశీలనలో గుర్తించారు. దిగుబడి సామర్థ్యంలోనూ ప్రకృతి వ్యవసాయ పంట మెరుగైన స్థితిలో ఉన్నట్లూ గమనించారు.

గృహ స్థలాల రెగ్యులరైజేషన్ ప్రక్రియకు స్పష్టమైన విచారణ చేయాలి



గుంటూరు,పెన్ పవర్,నవంబరు 9 :

గృహ స్థలాల రెగ్యులరైజేషన్ ప్రక్రియకు స్పష్టమైన విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. వివిధ విభాగాల క్రింద నిర్దేశిత ప్రదేశంలో నివాస భవనాలు, తదితర అంశాలపై కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డికెటి, జి.ఓ 30, 306, దేవదాయ భూములు, వక్ఫ్, అభ్యంతరకర భూములు, ఇతర విభాగాల క్రింద ఉన్న భూములను విచారణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో సూచించిన విధంగా వివిధ విభాగాల వారీగా ఉన్న స్థలాల్లో ఉన్న వారి అర్హతను గుర్తించాలని చెప్పారు. ఇందుకు గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు పొందాలని స్పష్టం చేశారు. చెరువులు, కాలువలు, దారులు తదితర అభ్యంతర విభాగాల క్రింద ఉన్న స్థలాలను పక్కాగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. జలవనరుల శాఖ, భూగర్భ జలాల శాఖ తదితర సంబంధిత శాఖల నుండి నివేదికలు పొందాలని సూచించారు. వీటిని అమలు చేయటకు స్పష్టమైన విధి విధానాలు (ఎస్.ఓ.పి) తయారు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా అటవీ అధికారి ఎం.హిమ శైలజ, డిప్యూటీ కలెక్టర్ లు ఎం. గంగరాజు, ఏ. లక్ష్మీ కుమారి, డేవిడ్, వెంకటేష్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి అందే అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి అదనపు కమిషనర్ ఐ.కిషోర్.

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

సోమవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం ద్వారా అదనపు కమిషనర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగాంఅదనపుకమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎత్తివేసిందని, ఇక నుండి ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ కు అధికారులు నిర్దేశిత సమయానికి హాజరై, ఫిర్యాదులపరిష్కారంపైప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు.



ఫిర్యాదుల్లో ఎక్కువగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించినవే వస్తున్నాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అర్జీలపరిష్కారంలోఏదైనాఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి,ఎండార్స్మెంట్ఇవ్వాలని తెలియచేశారు. నిర్దిష్టగడువులోగాపరిష్కారంచూపనిఅధికారులపై శాఖాపరమైన చర్యలుతీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు.పిజిఆర్ఎస్ ద్వారా 16 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10,ఇంజినీరింగ్‌విభాగం4,ప్రజారోగ్య విభాగానికి సంబందించి2ఫిర్యాదులుఅందాయన్నారు.కార్యక్రమంలోఅదనపుకమిషనర్ జి.రవీంద్ర (ఎస్టబ్యూ), ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

కార్పొరేటర్ రంగావజ్జుల గాయత్రి ఘన విజయం.. కూటమి నాయకులతో భారీ విజయోత్సవ ర్యాలీ

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ 43వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి రంగావజ్జుల గాయత్రి ఘన విజయం సాధించిన సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలోభారీవిజయోత్సవర్యాలీనిర్వహించారు.అరండల్‌పేట 17వ లైనులోని కోదండ రామాలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ భారత్‌పేట, పొట్టి శ్రీరాములు నగర్, లాడ్జి సెంటర్, లక్ష్మీపురం, వాజపేయి సర్కిల్ మీదుగా బ్రాడీపేటలోని కార్యాలయం వరకు ఉత్సాహభరితంగా కొనసాగింది. ముందుగా కోదండ రామాలయం వద్ద మిఠాయిలు పంపిణీ చేసి, బాణసంచా కాల్చి విజయోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. గుంటూరు కార్పొరేషన్‌లో కూటమి జయకేతనం ఎగరవేయడం, 43వ డివిజన్‌లో రంగావజ్జుల గాయత్రి మంచి మెజారిటీతో విజయం



సాధించడం ప్రజల ఆదరణకు నిదర్శనమన్నారు. గాయత్రి విజయానికి కృషి చేసిన డివిజన్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన కార్పొరేటర్ రంగావజ్జుల గాయత్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి వల్లే తనకు ఈ ఘన విజయం లభించిందని అన్నారు. తనను ఆదరించి గెలిపించిన 43వ డివిజన్ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో డివిజన్‌లో అనేక సమస్యలను గుర్తించానని, వాటిని కౌన్సిల్ ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, 43వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.ఈ విజయోత్సవ ర్యాలీలో బీజేపీ



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలపాటి రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, ఈదర శ్రీనివాసరెడ్డి, మేళం సైదయ్య, రామినేని రవీంద్ర, లక్ష్మయ్య, రబ్బాని, తిరుపతిరావు, మైనం లక్ష్మీనారాయణ, మైనం రమేష్, మైనం సురేష్, ఉదయ్ భాస్కర్, తాయిరాం ఉయ్యాల, శ్యాంవరప్రసాద్, శేషుబాబు, పాటిబండ్ల నారాయణ, ఆవుల వెంకటేశ్వరరావు, కారంశెట్టి సత్యనారాయణ, జంధ్యాల సాయి రాధాకృష్ణ, మారుతి గౌతమ్, దేసు సత్యనారాయణ, మోతే శేషగిరి, పోతురాజు వెంకట్, భూలక్ష్మి, సంధ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే తొలిసారిగా పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభం కమిషనర్ కే. మయూర్ అశోక్

గుంటూరు:పెన్ పవర్, నవంబర్, 9,

గుంటూరు నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించి, వాతావరణంలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు నగర పాలక సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోనే తొలిసారిగా పైలెట్ ప్రాజెక్ట్ కింద గుంటూరు గాంధీ పార్కులో ఆల్గే ట్రీని ఏర్పాటు చేసినట్లు నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ సోమవారం వెల్లడించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆల్గే ట్రీ అనేది సాధారణ చెట్టు కాదని, సూక్ష్మ శైవలాలతో కూడిన ప్రత్యేక ట్యాంక్ వ్యవస్థ అని తెలిపారు. ఈ వ్యవస్థ కలుషిత గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందని వివరించారు.నవ గుంటూరు కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఈ ఆల్గే ట్రీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సౌరశక్తితో పనిచేసే ఈ వ్యవస్థలో సోలార్ ప్యానెల్స్, పంపులు, సెన్సార్లు, ఎల్ఈడీ లైట్లు ఉంటాయని పేర్కొన్నారు. ఒక ఆల్గే ట్రీ సుమారు 20 నుంచి 25 పెద్ద చెట్లకు సమానమైన కార్బన్ గ్రహణ సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.నగరంలోని రద్దీ ప్రాంతాల్లో, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద వీటిని ఏర్పాటు చేయడానికి త్వరలో చర్యలు తీసుకుంటామని



కమిషనర్ వెల్లడించారు.ఆల్గే ట్రీల ఏర్పాటు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, సూక్ష్మ కణాల కాలుష్య నియంత్రణకుసహాయపడుతుందనితెలిపారు.ముఖ్యంగాపిల్లలు, యువతలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకుఈఆధునికవిధానందోహదపడుతుందని పేర్కొన్నారు.గుంటూరు నగరాన్ని పచ్చదనం, సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఇటువంటి పర్యావరణహిత కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తామని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు.

సంప్రదాయ కళలకు ఆధునిక మార్కెట్ వేదిక.. స్టాల్ ఇన్ మాల్ ప్రారంభం

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 9,

గ్రామీణ ప్రాంతాల్లోని చేనేత, హస్తకళాకారుల ఉత్పత్తులకు ఆధునిక మార్కెటింగ్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నాబార్డు ప్రాంతీయ కార్యాలయ సీజీఎం సోమేందర్ సింగ్ తెలిపారు.విజయవాడ ఎంజీ రోడ్డులోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో నాబార్డు, నేస్తం ఫౌండేషన్ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ స్టాళ్లను సోమవారం నాబార్డు సీజీఎం సోమేందర్ సింగ్, నేస్తం ఫౌండేషన్ సీఈవో సురేష్ వేసంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత, హస్తకళాకారులతో మాట్లాడి వారి ఉత్పత్తులను పరిశీలించారు.గ్రామీణ కళాకారులు ఎంతో నైపుణ్యంతో తయారుచేసే సంప్రదాయ ఉత్పత్తులను నేరుగా పట్టణ



వినియోగదారులకు చేరువ చేయడం ద్వారా వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించవచ్చని సోమేందర్ సింగ్ పేర్కొన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులకు తగిన గుర్తింపు, ఆదాయం లభించేలా నాబార్డు కృషి చేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులను సైతం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.నేస్తం ఫౌండేషన్ సీఈవో సురేష్ వేసం మాట్లాడుతూ..భారతీయసంస్కృతి,సంప్రదాయాల కుప్రతీకలైనచేనేత, హస్తకళలను పరిరక్షించడంతో పాటు కళాకారుల జీవనోపాధిని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ స్టాళ్లు నవంబర్ 9 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజలు మాల్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి చేనేత, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం ఎన్. సత్యనారాయణ, పీవీపీ మాల్ మేనేజర్ అనిల్, నేస్తం ఫౌండేషన్ సిబ్బంది కె. లక్ష్మీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెన్సస్ ఫేజ్-2 (జనాభా గణన) పై జిల్లాస్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

గుంటూరు, పెన్ పవర్,నవంబర్ 9:

భారత జనగణన--2027లో భాగంగా ఫేజ్-2 జనాభా గణన నిర్వహణకు సంబంధించి జిల్లాస్థాయి, ఛార్జ్ స్థాయి అధికారులకు రెండు రోజులశిక్షణ కార్యక్రమం సోమవారం గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ప్రారంభమైంది.డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర సెన్సస్ శిక్షకులు ప్రసన్న కుమార్ అధికారులకు జనాభా గణన విధివిధానాలు, నిర్వహణ పద్ధతులు, అధికారుల బాధ్యతలు తదితర అంశాలపై శిక్షణ అందించారు. జిల్లా సెన్సస్ కోఆర్డినేటర్లు ఆదిలక్ష్మి, రమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర సెన్సస్ అధికారులు జిల్లా కలెక్టర్ సి యం.సాయికాంత్ వర్మ ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, జనాభా గణన ఫేజ్-2 నిర్వహణకు సంబంధించి చేపడుతున్న శిక్షణ కార్యక్రమం ఉద్దేశాలు, కార్యాచరణ,



అధికారులకు అందిస్తున్న శిక్షణ వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, జెడ్పీ సీఈవో జ్యోతి బసు, సీపీఓ శేషశ్రీ, సర్వే ఏడీ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

30 వ డివిజన్ లో ఘనంగా జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి





గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

దీపావళి పండుగను పురస్కరించుకొని 30 వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ళ శిరీష ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలోని పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చుతూ , స్వీట్లు పంపిణీ చేశారు. కూటమి నాయకులు , స్థానిక ప్రజలతో కలిసి పెద్దఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ ఫలాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు వైసీపీని ఛీ కొట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు చూసాక వైసీపీ కి ప్రజల మనసుల్లో కాసింత చోటు కూడా లేదని తేలిపోయిందని ఆళ్ళ హరి అన్నారు. స్థానిక కార్పొరేటర్ ఆళ్ళ శిరీష మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగులు నింపటమే దీపావళి అర్థమని , అలాగే డివిజన్ లోని ప్రతీ సమస్యను పరిష్కారించి అభివృద్ధి వెలుగులు నింపుతామని అన్నారు. వేడుకల్లో కూటమి నేతలు మెహబూబ్ భాష , మురళి , బుజ్జి మేస్త్రి , ఉప్పుతల సాంబయ్య , మారుతీ కిషోర్ , నాజర్ వలి , లక్ష్ముల భాష , నగేష్ , ఫణి , నండూరి స్వామి , షంషేర్, హఫీజ్ , లోకేష్ , సాయి , మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తికి ప్రతీకగా యూత్ టైం బ్యాంక్ సేవలు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, నవంబర్, 9,

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలు విజయవంతంగా200రోజులుపూర్తిచేసుకోవడంఅభినందనీయమని యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా పర్యాటక, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల సమన్వయ అధికారి డా. కొల్లేటి రమేష్ తెలిపారు.ఈ ఏడాది మార్చి 17న విజయవాడ ప్రభుత్వసర్వజనఆసుపత్రి(జీజీహెచ్)లో ప్రారంభించిన ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. వివిధ కళాశాలలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, అంధులు, నిరక్షరాస్యులకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. రాష్ట్రంలోనే వినూత్నంగాప్రారంభించినఈసేవాకార్యక్రమంవిజయవాడ జీజీహెచ్లో 200 రోజులపాటు నిరంతరంగా కొనసాగడం విశేషమని కలెక్టర్ డా. లక్ష్మీశ అభినందించారు. యూత్ టైం బ్యాంక్ 200వ రోజు సేవల్లో భాగంగా విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించారు. ఈ సందర్భంగా వాలంటీర్లతో పాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి, కళాశాల ప్రిన్సిపల్ను కలెక్టర్





అభినందించారు. యూత్ టైం బ్యాంక్ వాలంటీర్లు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆన్లైన్లో ఓపీ నమోదు చేయడం, వైద్యులను సంప్రదించడంలో సహకరించడం, వైద్య పరీక్షలు చేయించడం, మందులు పొందడంలో సహాయం చేయడం వంటి సేవలను అందిస్తున్నారు. ఇప్పటివరకు యూత్ టైం బ్యాంక్ ద్వారా 5,169 మంది వాలంటీర్లు సేవలందించగా, మొత్తం 20,076 గంటల సమయాన్ని ప్రజాసేవకు వెచ్చించారు. ఈ సేవల ద్వారా 12,338 మంది రోగులకు సహాయం అందించినట్లు డా. కొల్లేటి రమేష్ వివరించారు.ఈ సేవా కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు స్వచ్ఛంద సంస్థలు, విశ్రాంత ఉద్యోగులు, ఆసక్తి గల యువత, ఇతర సేవాభిలాషులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. సేవల్లో భాగస్వాములు కావాలనుకునేవారు యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్ను 9487916504 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

200వ రోజు కార్యక్రమంలో జీజీహెచ్ హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ రామారావు, చంద్రశేఖర్ రెడ్డి, జాఫర్, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి రియాన్, వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

నూతన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అభినందనలు



పెన్ పవర్ పెనమలూరు నవంబర్ 9

పెనమలూరు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఆదివారం పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను అభినందించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు.

ప్రజల ఆశీర్వాదమే బలం.. గ్రామాల అభివృద్ధే లక్ష్యం అని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు.

5కు 5 జడ్పీటీసీ స్థానాలు కైవసం.. 59 ఎంపీటీసీలకు 46 స్థానాల్లో ఘన విజయం.. ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు

గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులునాయకత్వంలోప్రత్తిపాడు,వట్టిచెరుకూరు, పెదనందిపాడు, కాకుమాను, గుంటూరు రూరల్ మండలాల్లో ఐదు జడ్పీటీసీ స్థానాలకు ఐదు స్థానాలను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అలాగే 59 ఎంపీటీసీ స్థానాలకు గాను 46 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు.ఈ విజయంతో కూటమి శ్రేణులుబాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. విజయం సాధించిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజేతలను శాలువాలతో సత్కరించి అభినందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి



పార్టీల ఐక్యత, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.

గెలుపును పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించాలని, గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆచంట సునీత, గుంటూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగస్థల దిగ్గజం సీనియర్ డివికి ఘన నివాళులు

వేటపాలెం, నవంబరు 9, (పెన్ పవర్) :

ప్రముఖ రంగస్థల నటులు దుబ్బు వెంకట సుబ్బారావు (సీనియర్ డివి) 37వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, రంగస్థల కళాకారులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. రామన్నపేట పంచాయతీ పరిధిలోని కొత్తనగర్లో ఆయన మనవడు జూనియర్ డివి సుబ్బారావు నివాసం వద్ద ఏర్పాటు చేసిన సీనియర్ డివి విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా సీనియర్ డివి రంగస్థలానికి అందించిన సేవలను,నటుడిగాఆయనసాధించినగుర్తింపునుస్మరించుకున్నారు. ఆయన కళా ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ డివి సుబ్బారావు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు జక్కం రాంబాబు, కర్ణ శ్రీనివాసరావు (పెద్దోడు), ఉలిచి శ్రీనివాసరావు, కోలా సుబ్బారావు, గిద్దలూరి వెంకట సుబ్బారావు, కె. బ్రహ్మం తదితరులు, అభిమానులు పాల్గొన్నారు.



విద్యార్థినుల భవిష్యత్తుకు భద్రత ఎంతో అవసరం రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య

విజయవాడ: పెన్ పవర్ నవంబర్ 9,

విద్యార్థినులు విద్యలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు.ఆదివారం ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 'విద్యార్థినీ... జర భద్రం'పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల భద్రత విషయంలో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రాప్తాడు వంటి ఘటనలు సమాజానికి మాయని మచ్చలని, ఇటువంటి ఘటనలకు దారితీసే చెడు ప్రభావాల నుంచి విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, అవి జరగకుండా నివారించడమే సమాజం బాధ్యతని పేర్కొన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ప్రభుత్వంసమన్వయంతో కృషి చేసినప్పుడే మహిళలు, విద్యార్థినులపై జరిగే దాడులను అరికట్టగలమన్నారు.

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. రామచంద్రరావు





మాట్లాడుతూ విద్యార్థినులపై అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచి, చెడుల మధ్య తేడాను గుర్తిస్తూ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 'జర భద్రం' వంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని బోర్డు చైర్మన్ను కోరారు.మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలనుతల్లిదండ్రులతోనిర్భయంగాపంచుకోవాలని, వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు.న్యాయవాది డి. సౌజన్య మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న అకృత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గృహహింస, బాల్యవివాహాలు,కిడ్నాప్లు,అపరిచితులతోపరిచయాల విషయంలోతగినజాగ్రత్తలుతీసుకోవాలనిసూచించారు. సామాజికవేత్త గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ 'జర భద్రం' అంటే భయపెట్టడం కాదని, జాగ్రత్తగా ఉండాలనే అవగాహన కల్పించడమేనని వివరించారు. తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పే గురువులను గౌరవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థినులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, డి.సి.ఓ. అంగడి మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ కె. బ్యూల, జి.కొండూరు ఎస్సై సతీష్, మహిళా ఎస్సై గిరిజామణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ అభినందన సభ





గుంటూరు, పెన్ పవర్, నవంబర్, 9,

జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గుంటూరు మేయర్, కార్పొరేటర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు

ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు విజయం సాధించిన ప్రజాప్రతినిధులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్థానిక సంస్థలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ లక్ష్మీ అపర్ణ , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ అహ్మద్ , గుంటూరు జిల్లా భాజపా అధ్యక్షులు తిరుపతి రావు ,బీజేపీ నాయకులు,నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారులి

నూతన జడ్పీటీసీ సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేసిన జెడ్పీ సీఈవో పి.సుశీల

విజయవాడ: పెన్ పవర్,నవంబర్, 9,

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జడ్పీటీసీ) సభ్యులుగా నూతనంగా ఎన్నికైన 15 మంది సభ్యులకు రిటర్నింగ్ అధికారి, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.సుశీల సోమవారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు స్థానిక ఎన్టీఆర్ జిల్లా జెడ్పీ సీఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విజేతలకు అధికారిక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.

విజయవాడ రూరల్ జెడ్పిటిసి అభ్యర్థి బాల కోటేశ్వరరావు నూతులపాటి (బీజేపీ) శనివారం ఎన్నిక ధ్రువపత్రం అందుకోగా, చందర్లపాడు జడ్పిటిసిగా ఎంపికైన శేఖమూరి అపర్ణ బంధువులు చనిపోయిన





కారణంగా ఈ రోజు ఎన్నికల ధ్రువపత్రం పొందలేదు. ధ్రువీకరణ పత్రాలు స్వీకరించిన సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని, గ్రామీణాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, నూతన సభ్యుల వెంట వచ్చిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నూతన జడ్పీటీసీ వీరభద్రయ్యకు ఘన సన్మానం

వేటపాలెం, నవంబర్ 9, (పెన్ పవర్) :

వేటపాలెం మండల నూతన జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన నాసిక వీరభద్రయ్యను రిటైర్డ్ స్పేస్ సైంటిస్ట్ డాక్టర్ అందె మురళి వరప్రసాద్ సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రయ్యకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ మురళి వరప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఒకే పార్టీలో కొనసాగుతూ ప్రజలకు అందుబాటులో ఉన్న వీరభద్రయ్యకు ప్రజలు 8 వేలకుపైగా ఓట్ల మెజార్టీతో విజయం అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు



ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. వేటపాలెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు పోలకం చంద్రశేఖర్, బట్ట మోహన్ రావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు, నజీర్లు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయగుప్తా కుటుంబ సేవా నిరతి ఆదర్శనీయం: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

ఏరియా ఆసుపత్రిలో స్వయంగా భోజనాలు వడ్డించిన శాసనసభ్యులు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు





నరసరావుపేట, పెన్ పవర్ నవంబర్ 09:

గర్భిణీ స్త్రీలకు, ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించడం మహోత్కృష్టమైన సేవా కార్యక్రమమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రతి నెలా 9వ తేదీన నిర్వహించే గర్భిణుల ప్రత్యేక వైద్య పరీక్షల సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త (శారదాంబ జ్యూయలర్స్), నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తన దివంగత తల్లిదండ్రులు కీ॥శే॥ నాగసరపు రామారావు, కీ॥శే॥ నాగసరపు సుబ్బరత్నం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోమవారం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు, వారి సహాయకులకు ఎమ్మెల్యే స్వయంగా భోజనాలు వడ్డించి అన్నదాన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2017 నుంచి ప్రతి నెలా 9వ తేదీన సుమారు 400 మంది గర్భిణులు, బాలింతలు, వారి సహాయకులకు నాగసరపుసుబ్బరాయగుప్తాకుటుంబంనిరంతరాయంగా భోజన వసతి కల్పిస్తుండటం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. రూ. 2 లక్షలతో పార్టిషన్ల నిర్మాణం, తిలక్ స్కూల్ కంప్యూటర్ ల్యాబ్ అభివృద్ధికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. వరదలు, తుపాన్ల వంటి విపత్తుల్లోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ నాగసరపు సుబ్బరాయగుప్తా, వారి కుమారులు రూపేష్ గుప్తా, రామ్‌దేవ్ గుప్తా అన్నార్తులను ఆదుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజాసేవ చేసే ఇలాంటి దాతలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల స్మృత్యర్థం నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసి స్వయంగా భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో ఈ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ లక్కీ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు సోమారెడ్డి, కొట్టా కిరణ్ కుమార్, కదం నాగజ్యోతి, కారంశెట్టి రాంబాబు, గూడూరు శేఖర్, కాకాని హరికృష్ణ, అంకమ్మ చౌదరి, సురేష్, ప్రసాద్, వాసులతో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేకపాటి కుటుంబం రాజకీయ చరిత్రపై మంత్రి ఆనం విమర్శలు

నెల్లూరు, నవంబర్ 9, పెన్ పవర్ స్టేట్ ఇంచార్జ్.

మేకపాటి కుటుంబానికి చెందిన కొందరు నాయకులు గతంలో రాజకీయాల్లో వ్యవహరించిన తీరుపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. 1980, 1990 దశకాలలో ఆత్మకూరు, మర్రిపాడు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలు, పోలీస్ స్టేషన్‌పై దాడులు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు వంటి అంశాలను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే ముందు గత చరిత్రను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

1996లో మాగుంట సుబ్బరామిరెడ్డి మరణానంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, ఆయన కుటుంబ సభ్యులపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న దాడులు, 1998 ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను కూడా మంత్రి ప్రస్తావించారు. రాజకీయాల్లో హింసకు తావులేదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే రాజకీయ పోరాటం జరగాలని స్పష్టం చేశారు.

కేరళ రోడ్డు కాంట్రాక్టు వ్యవహారంపై ప్రశ్నలు

కృష్ణమోహన్ కన్స్ట్రక్షన్స్ (ఖవీజ), గురువాయూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన కేరళ రాష్ట్రంలోని జాతీయ రహదారి కాంట్రాక్టు వ్యవహారాన్ని మంత్రి ప్రస్తావించారు. పాలక్కాడ్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు చూపించి టోల్ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఈ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఏఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు, కేసులు, ఆస్తుల జప్తు అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.



ఈడీ అధికారులు సుమారు రూ.125.21 కోట్ల విలువైన ఆస్తులు లేదా బ్యాంకు ఖాతాలను జప్తు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంపై వైసీపీ నాయకులు తమ వాదనను స్పష్టం చేయాలని సవాల్ విసిరారు.

అలాగే పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కుటుంబ ఆస్తులకు సంబంధించిన నకిలీ పత్రాలు, ఫోర్జరీ ఆరోపణలపై ఐపీసీ సెక్షన్లు 419, 420, 467, 468, 471, 120బీతో పాటు ఇతర వర్తించే నిబంధనల కింద కేసు నమోదైనట్లు, ఎఫ్‌ఐఆర్ నంబర్ 109/2026గా నమోదైనట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు తమ వివరణ ఇవ్వాలని అన్నారు.

ఆత్మకూరుకు అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం: మంత్రి ఆనం

రాజకీయ విమర్శలు, ఆరోపణలకు ప్రజాసేవే సమాధానమని మంత్రి స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల విశ్వాసాన్ని పొందామని చెప్పారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలు ఇచ్చిన భారీ విజయాన్ని అభివృద్ధి బాధ్యతగా స్వీకరిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు ప్రజాప్రతినిధుల సహకారంతో పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తామని చెప్పారు.

ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో పాటు ఆధ్యాత్మిక ఆత్మకూరును కూడా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ప్రజలకు సేవలందిస్తామని, ప్రస్తుతం సాధించిన 18 వేల ఓట్ల ఆధిక్యాన్ని భవిష్యత్తులో 40 నుంచి 50 వేల ఓట్ల స్థాయికి తీసుకెళ్లేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్డీఏ కూటమి ఐక్యతతో ఆత్మకూరు నియోజకవర్గంలో పసుపు జెండాను మరింత బలోపేతం చేస్తామని, అభ్యర్థులు ఎవరైనా కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయడం తమ నాయకుల బాధ్యత అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షమే

- పట్టణమైనా, పల్లె అయినా విజయం కూటమిదేనన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- 78 ఎంపీటీసీ స్థానాల్లో 70, మూడు జడ్పీటీసీలు ఏకగ్రీవం, 28 వార్డుల్లో 23 కూటమికే
- నవంబర్ 7 కోవూరు చరిత్రలో నిలిచిపోతుందని హర్షం
- ఐదేళ్ల అరాచక పాలనపై రెండున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమం గెలిచిందని వెల్లడి
- బ్యాలెట్ ఎన్నికల్లోనూ ప్రజాతీర్పును ప్రతిపక్షం ఇప్పటికైనా గౌరవించాలని హితవు
- గెలిచిన ప్రజాప్రతినిధులకు రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవ చేయాలని దిశానిర్దేశం
- పంచాయతీ ఎన్నికల్లోనూ ఏకపక్ష తీర్పు ఖాయమని ధీమా

పెన్ పవర్ నవంబర్ 9 (స్టేట్ బ్యూరో):

ఈవీఎంలపై నిందలేసిన వారికి బ్యాలెట్ పేపర్లతో జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు గట్టి సమాధానమిచ్చారని కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లతో కలిసి ఆదివారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కోవూరు నియోజకవర్గంలోని 78 ఎంపీటీసీ స్థానాల్లో 70, మూడు జడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవంగా, మరో రెండు భారీ మెజారిటీలతో కూటమి ఖాతాలో చేరాయన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలోనూ 28 వార్డులకు 23 కూటమి అభ్యర్థులే గెలిచారని చెప్పారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి గారు, కౌన్సిలర్ అభ్యర్థులు, ఐదు మండలాల జడ్పీటీసీ అభ్యర్థులు, 70 మంది ఎంపీటీసీ అభ్యర్థులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు.

రాష్ట్రానికి, కోవూరు నియోజకవర్గానికి దీపావళి ఒకరోజు ముందే వచ్చిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. నవంబర్ 7 రాష్ట్ర చరిత్రతో పాటు కోవూరు చరిత్రలోనూ నిలిచిపోతుందని చెప్పారు. పట్టణమైనా, పల్లె అయినా ప్రజల తీర్పు ఒక్కటేనని మరోసారి రుజువైందన్నారు. ఐదేళ్ల అరాచక పాలనపై రెండున్నరేళ్ల అభివృద్ధి, సంక్షేమం సాధించిన విజయమిదని వ్యాఖ్యానించారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

నాకంటే ఎక్కువ మెజారిటీ ఇచ్చారు.. శిరస్సు వంచి నమస్కరిస్తున్నా





జెండా మోసింది మీరే.. గెలిపించింది మీరే

ఈ విజయం వెనుక అభ్యర్థులతో పాటు మూడు పార్టీల నాయకుల కృషి, కార్యకర్తల శ్రమ ఉన్నాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రశంసించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చి, కూటమి జెండాను భుజాన మోస్తూ వీధివీధి తిరిగి ప్రభుత్వ పనితీరును వివరించారని కొనియాడారు. వానలను సైతం లెక్కచేయకుండా కష్టపడిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

అభివృద్ధికి అండగా నిలిచిన నాయకత్వం

గడిచిన రెండున్నరేళ్లలో కోవూరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ ప్రయాణం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారి సహకారం, యువ నాయకుడు నారా లోకేష్ గారి ఆలోచన ఉన్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలుస్తున్న మంత్రి నారాయణ గారికి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గెలిచిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

తాను కోరినట్లుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి కోవూరు ప్రజలు స్థానిక ఎన్నికల్లో విజయ కానుకను అందించారని ఎమ్మెల్యే గారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ గెలుపు తమపై మరింత బాధ్యతను పెట్టిందన్నారు. గెలిచిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవ చేయాలని సూచించారు. ఇచ్చిన ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని, చెప్పిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని, ప్రతి వార్డులో, ప్రతి పల్లెలో, ప్రతి మండలంలో అభివృద్ధి వేగాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రజలు ఓట్ల రూపంలో ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందిస్తామన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు ఏకపక్ష తీర్పునిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఆపదలో ప్రయాణికులకు అండగా రెడ్‌క్రాస్ సేవలు.. రైల్వే అధికారుల అభినందనలు

చీరాల, నవంబర్ 9 (పెన్ పవర్):

తుఫాను ప్రభావంతో చీరాల రైల్వే స్టేషన్‌లో చిక్కుకుపోయిన రైలు ప్రయాణికులకు ఆపన్నహస్తం అందించిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు రైల్వే శాఖ నుంచి ప్రశంసలు లభించాయి. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి ఆహారం, తాగునీరు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్న రెడ్‌క్రాస్ సభ్యుల సేవలను రైల్వే అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా సేవల్లో పాల్గొన్న ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ సూరంపల్లి తేజస్వి, మేనేజింగ్ కమిటీ సభ్యుడు తడవర్తి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు సూరంపల్లి పవన్ కుమార్, రోశయ్య, గణేష్ యూత్ సభ్యులతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు బాల సుబ్రహ్మణ్యం, గుర్రం అనిల్, చుండూరు విజేత అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు.విపత్కర పరిస్థితుల్లో ప్రయాణికులకు అండగా నిలిచి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం



అభినందనీయమని రైల్వే అధికారులు పేర్కొన్నారు. సామాజిక సేవలోరెడ్‌క్రాస్‌సంస్థ చూపిన చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ బూదరాజు శశికిరణ్‌తో పాటు సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

కుందేరు వరదతో నీట మునిగిన వేరుశెనగ పంటలు.. రైతులకు నష్టపరిహారం అందించాలి



చీరాల, నవంబర్ 9, (పెన్ పవర్) :

తోటవారిపాలెం పంచాయతీ పరిధిలో కుందేరు వరద నీటికి మునిగిపోయిన వేరుశెనగ పంట పొలాలను వైఎస్ఆర్ రైతు విభాగం నాయకులు పరిశీలించారు. కుందేరు వరద ఉధృతి కారణంగా కావూరివారిపాలెం వరకు పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు తెలిపారు.ఈపురుపాలెం స్ట్రెట్ కట్ నుంచి పర్చూరు ప్రాంతానికి చెందిన మురుగునీరు సముద్రంలోకి వెళ్లే మార్గంలో కుందేరు వద్ద వరద నీరు ప్రవేశించకుండా గతంలో ఏర్పాటు చేసిన గేట్లు (తలుపులు) ప్రస్తుతం పాడైపోయాయని పేర్కొన్నారు. దీంతో వరద నీరు కుందేరు పరివాహక ప్రాంతంలోని పంట పొలాల్లోకి చేరి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని వివరించారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పాడైపోయిన గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతుల పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షుడు కావున రమణారెడ్డి, దేవసహాయం, గండూరి వెంకట్రావు తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

దత్తత విధానం, బాల్య వివాహాల నివారణపై రైల్వే స్టేషన్లలో అవగాహన



చీరాల, నవంబర్ 9 (పెన్ పవర్):

బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్లలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఈ కార్యక్రమాలను చేపట్టింది.జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకుని చట్టబద్ధమైన దత్తత విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఊయల' కార్యక్రమం గురించి ప్రయాణికులు, రైల్వే సిబ్బందికి వివరించారు. రైల్వే స్టేషన్లు, పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అనాథగా లేదా వదిలివేయబడిన శిశువులు కనిపిస్తే వారిని స్వయంగా తీసుకెళ్లకుండా వెంటనే బాలల సంరక్షణ విభాగానికి లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

అదేవిధంగా బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణకు ఉన్న చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆపదలో ఉన్న పిల్లలకు తక్షణ సహాయం అందించేందుకు 1098 టోల్‌ఫ్రీ నంబరును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. పురుషోత్తమరావు, ప్రొటెక్షన్ అధికారులు జి. కృష్ణ, జి. స్వప్న ప్రియ, బాపట్ల ఏఎస్ఐ ఎస్. శ్రీనివాసరావు, చీరాల ఎస్ఐ ఆర్. శ్రీనివాసరెడ్డి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సుభాని, రైల్వే సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

నెల్లూరు నగరంలో జనసేన 100% స్ట్రైకింగ్ రేట్ తో గెలిచిన కార్పొరేటర్లకు కిషోర్ గునుకుల అభినందనలు!

పెన్ పవర్ నవంబర్9 స్టేట్ బ్యూరో

నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసి విజయం సాధించిన జనసేన పార్టీ కార్పొరేటర్లు

21వ డివిజన్: విజయలక్ష్మి గునుకుల
- 29వ డివిజన్: నాగిసెట్టి మురళీకృష్ణ
- 30వ డివిజన్: నూనె రిషికేశ్ యాదవ్
- 45వ డివిజన్: చిత్తలూరు సుందరామిరెడ్డి
- 53వ డివిజన్: శ్రీమతి కొప్పోలు నవ్యలక్ష్మి

-6వ డివిజన్: బత్తల శ్రీకాంత్ లను జనసేన నాయకుడు కిషోర్ గునుకుల మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

అదేవిధంగా, 15వ డివిజన్ కార్పొరేటర్ కెజియా కుమారి, 71వ డివిజన్ కార్పొరేటర్ షేక్ అలియా అందుబాటులో లేకపోవడంతో వారికి ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేశారు.

నెల్లూరు నగరంలో జనసేన పార్టీ సాధించిన 100 శాతం స్ట్రైకింగ్ రేట్ ఎంతో గర్వకారణమని, ఈ విజయాన్ని పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అంకితం చేస్తున్నామని కిషోర్ గునుకుల పేర్కొన్నారు.

భవిష్యత్తులో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలను సమన్వయంతో కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ విజయానికి కృషి చేసిన ప్రతి జనసైనికుడికి, నాయకుడికి, వీర మహిళకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



మేకపాటి కుటుంబం రాజకీయ చరిత్రపై మంత్రి ఆనం విమర్శలు

నెల్లూరు, నవంబర్ 9, పెన్ పవర్ స్టేట్ ఇంచార్జ్.

మేకపాటి కుటుంబానికి చెందిన కొందరు నాయకులు గతంలో రాజకీయాల్లో వ్యవహరించిన తీరుపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. 1980, 1990 దశకాలలో ఆత్మకూరు, మర్రిపాడు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలు, పోలీస్ స్టేషన్‌పై దాడులు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు వంటి అంశాలను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే ముందు గత చరిత్రను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

1996లోమాగుంట సుబ్బరామిరెడ్డి మరణానంతరం జరిగిన రాజకీయ పరిణామాలు, ఆయన కుటుంబ సభ్యులపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న దాడులు,1998ఎన్నికలసమయంలోచోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను కూడా మంత్రి ప్రస్తావించారు. రాజకీయాల్లో హింసకు తావులేదని, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే రాజకీయ పోరాటం జరగాలని స్పష్టం చేశారు.

కేరళ రోడ్డు కాంట్రాక్టు వ్యవహారంపై ప్రశ్నలు

కృష్ణమోహన్ కన్స్ట్రక్షన్స్ (ఖవీజ), గురువాయూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన కేరళ రాష్ట్రంలోని జాతీయ రహదారి కాంట్రాక్టు వ్యవహారాన్ని మంత్రి ప్రస్తావించారు. పాలక్కాడ్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు చూపించి టోల్ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఈ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఏఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు, కేసులు, ఆస్తుల జప్తు అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈడీ అధికారులు సుమారు రూ.125.21 కోట్ల విలువైన ఆస్తులు లేదా బ్యాంకు ఖాతాలను జప్తు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంపై వైసీపీ నాయకులు తమ వాదనను స్పష్టం చేయాలని సవాల్ విసిరారు.అలాగే పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కుటుంబ ఆస్తులకు సంబంధించిన నకిలీ పత్రాలు, ఫోర్జరీ ఆరోపణలపై ఐపీసీ సెక్షన్లు 419, 420, 467, 468, 471, 120దీతో పాటు ఇతర వర్తించే నిబంధనల కింద కేసు నమోదైనట్లు, ఎఫ్ఐఆర్ నంబర్ 109/2026గా నమోదైనట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు తమ వివరణ ఇవ్వాలని అన్నారు.



ఆత్మకూరుకు అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం: మంత్రి ఆనం

రాజకీయ విమర్శలు, ఆరోపణలకు ప్రజాసేవే సమాధానమని మంత్రి స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల విశ్వాసాన్ని పొందామని చెప్పారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలు ఇచ్చిన భారీ విజయాన్ని అభివృద్ధి బాధ్యతగా స్వీకరిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు ప్రజాప్రతినిధుల సహకారంతో పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తామని చెప్పారు.

ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో పాటు ఆధ్యాత్మిక ఆత్మకూరును కూడా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ప్రజలకు సేవలందిస్తామని, ప్రస్తుతం సాధించిన 18 వేల ఓట్ల ఆధిక్యాన్ని భవిష్యత్తులో 40 నుంచి 50 వేల ఓట్ల స్థాయికి తీసుకెళ్లేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్డీఏ కూటమి ఐక్యతతో ఆత్మకూరు నియోజకవర్గంలో పసుపు జెండాను మరింత బలోపేతం చేస్తామని, అభ్యర్థులు ఎవరైనా కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయడం తమ నాయకుల బాధ్యత అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదు
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా







నవంబర్ 9, పెన్ పవర్ స్టేట్ ఇంచార్జ్

ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి లాగిన్‌లో నమోదైన ప్రతి దరఖాస్తుకు నిబంధనల ప్రకారం సముచిత సమాధానం అందించాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అటల్ పెన్షన్ యోజన అమలులో నిర్మల్ జిల్లాకు ఎక్సలెన్స్ అవార్డు అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) అమలులో 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లా 95 శాతం నమోదు లక్ష్యాన్ని సాధించి ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. జిల్లాలో మొత్తం 56,145 మంది ఈ పథకంలో చేరగా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు విశేష కృషి చేశారు.

ఈ నెల 6న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీఎఫ్ఆర్‌డీఏ సీజీఎం ఆశుతోష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్ అవార్డును అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ అవార్డును జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్‌డీఎం రాంగోపాల్‌ను అభినందించారు. జిల్లాకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన మంత్రి ఆనం.

- పోలీసుల అండతో రిగ్గింగ్ కు పాల్పడ్డారు.

- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు అడుగడుగునా అక్రమాలే.

- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.

నెల్లూరు, నవంబర్ పెన్ పవర్ స్టేట్ ఇంచార్జ్.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీఎమ్మెల్యే.వైఎస్సార్సీపీ ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి విక్రమ్ రెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులోని మేకపాటి నివాసం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉందని గ్రహించిన కూటమి ప్రభుత్వం పోలీసుల సహకారంతో అక్రమాలకు పాల్పడిందని, మంత్రి పదవి పోతుందనే భయంతోనే ఆత్మకూరులో అరాచకాలు చేశారని అన్నారు.నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు అడుగడుగునా వైఎస్సార్సీపీ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేశారని, కౌంటింగ్ లో అక్రమాలకు పాల్పడి ఓడిపోయే స్థానాల్లోనూ గెలుపు ప్రకటించుకున్నారని విమర్శించారు.పోలింగ్ రోజు మంత్రి ఆనం గొడవలు సృష్టించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారని, తిక్కవరం గ్రామంలో రిగ్గింగ్ జరుగుతోందని వెళ్తుంటే సీఐ గంగాధర్ తనను అడ్డుకున్నారని చెప్పారు. ఆ బూత్ లో సుమారు 300 ఓట్లకు పైగా టీడీపీ అభ్యర్థికి నమోదయ్యాయని ఆరోపించారు.





ఆత్మకూరు ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు, వీడియో దృశ్యాలు తమ వద్ద ఉన్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన వారికి ప్రజలే సమాధానం చెబుతారని విక్రమ్ రెడ్డి హెచ్చరించారు.

జనాభా గణన2027 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధం కావాలి: జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

నెల్లూరు, నవంబర్ 9, పెన్ పవర్ స్టేట్ ఇంచార్జ్

నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భారత జనాభా గణన2027లో భాగంగా ఫేజ్×× జనాభా లెక్కలసేకరణ(PopulationEnumeration)కు సంబంధించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు హాజరై, శిక్షణలో పాల్గొన్న జిల్లా సెన్సస్ అధికారులు, మండల స్థాయి చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లు, సెన్సస్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. జనాభా గణన ప్రక్రియలో ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జనాభా లెక్కల సేకరణలో ఖచ్చితత్వం, సమన్వయం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

నవంబర్ 9, 10 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో



డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుంచి విచ్చేసిన ఏడి రమాదేవి, జిల్లా కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి తదితరులు శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్రామన్, జడ్పీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

DIPRO, I&PR, NELLORE సేకరణ (PopulationEnumeration)కుసంబంధించి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు హాజరై, శిక్షణలో పాల్గొన్న జిల్లా సెన్సస్ అధికారులు, మండల స్థాయి చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లు, సెన్సస్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. జనాభా గణన ప్రక్రియలో ప్రతి అంశంపైపూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలోనేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

జనాభా లెక్కల సేకరణలో ఖచ్చితత్వం, సమన్వయం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నవంబర్ 9, 10 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుంచి విచ్చేసిన ఏడి రమాదేవి, జిల్లా కోఆర్డినేటర్ రాజమోహన్ రెడ్డి తదితరులు శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్రామన్, జడ్పీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన

- చట్టాలపై అవగాహనతోనే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుదల

శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబర్ 09:

జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తిలోని వంశీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ న్యాయవాదులు గరికిపాటి రమేష్, రాజేశ్వరరావు, వేదంమల్లి కార్టూన్, అరుణ్ కుమార్, శ్రీరామ్, ప్రజ్ఞశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా న్యాయవాదులు, విద్యార్థులతో కలిసి చట్టాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు, కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సమాజంలో న్యాయ అవగాహనను విస్తరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళా సేవా సిబ్బందికి భద్రత పెంచాలి



- లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ

శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబర్ 09:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య సేవ ద్వారా జీవనం సాగిస్తున్న మహిళా సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం సీఐటీయూ నాయకులు ఆలయ ఈవో బీకే వెంకటేశులను కలిసి వినతిపత్రం అందజేశారు.

మహిళా సిబ్బంది పట్ల కొందరు పురుష ఉద్యోగుల అనుచిత ప్రవర్తన, లైంగిక వేధింపులు ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రత, నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

వినతిపై స్పందించిన ఈవో, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తప్పించినట్లు తెలిపారు. తదుపరి విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం..

- ""స్థానికశీ"" లో ఘన విజయం

- ఫలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అద్భుత వ్యూహం

పెన్ పవర్ స్టేట్ బ్యూరో నవంబర్ 9

(ఉదయగిరి నియోజకవర్గంలో దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత టిడిపి స్థానిక ఎన్నికల్లో విజయ డంకా మ్రోగించింది .8 మండలాలున్న ఉదయగిరి నియోజకవర్గంలో, గత రెండున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇతోధికంగా నియోజకవర్గాన్ని.. పలు సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి బాట పట్టించారు.

దీంతో గత 25. సంవత్సరాలుగా సీతారాంపురంలో స్థానికఎన్నికల్లో గెలవని తెలుగుదేశం పార్టీఈఎన్నికల్లో విజయపతాకాన్ని ఎగురవేసింది. నియోజకవర్గంలో అత్యధికంగా ఎంపీటీసీ.. జడ్పిటిసి లను తెదేపా గెలుచుకోవడంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వ్యూహాత్మక కృషి, ప్రజల అభిమానం మెండుగా ఉన్నాయి. ఎనిమిది మండలాల్లో 83 ఎంపీటీసీ.. జెడ్పీటీసీ స్థానాలు ఉండగా.. వాటిలో 62.ఎంపీటీసీ...7.ఎంపిపీ...7. జడ్పీటీసీ స్థానాలను కూటమి గెలుచు కొని



స్థానిక ఎన్నికల్లో తన సత్తా చాటింది. (2004 నుండి 2024 వరకు ఈ నియోజకవర్గంలో తెదేపాకు ప్రతికూలంగా ఉన్న అంశాలను పక్కకు నెట్టి, ఎమ్మెల్యే కాకర్ల తన దైన శైలిలో ప్రజలకు తలలో నాలుక లా వ్యవరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో నియోజకవర్గాన్ని పరిగెత్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు కాకర్లపై అభిమానంతో ఏడు మండలాల్లో స్థానిక సమరంలో తెదేపాను అజేయంగా నిలిపారు. ఇదే స్ఫూర్తితో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సైతం సమాయత్తమవుతున్నారు . కేడర్కు నూతన ఉత్తేజాన్ని కలిగిస్తున్నారు

శ్రీ మృత్యుంజయ స్వామి వారికి విశేష అభిషేకం

- వేద మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో మహాభిషేకం.. లోకక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు

శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబర్ 09:

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం శ్రీ మృత్యుంజయ స్వామి వారికి విశేష అభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.

వేద మంత్రోచ్చారణల నడుమ పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీరు, చందనం, బిల్వదళాలు, సుగంధద్రవ్యాలతోస్వామివారికి మహాభిషేకం సమర్పించారు.

అనంతరంస్వామివారినివిశేషంగాఅలంకరించి,అర్చనలు, హారతి నిర్వహించారు. మహామృత్యుంజయ మంత్ర పారాయణంతో సాగిన ఈ పవిత్ర అభిషేకంలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందారు.లోకక్షేమం,సర్వజన సుఖశాంతులు,భక్తులకు ఆయురారోగ్యాలుకలగాలని అర్చకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ అభిషేక కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను పరవశింపజేసింది.



దీపావళి కాంతుల్లో గ్రామోత్సవం



పెన్ పవర్ స్టేట్ బ్యూరో నవంబర్ 9

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దీపావళిని పురస్కరించుకుని స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయ ప్రదక్షిణగా గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవంలో స్వామివారి ముందు భక్తులు బాణసంచా, టపాసులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. దీపావళి కాంతులతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా వెలిగిపోయింది.గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

కూటమికి వైసీపీ మధ్య బిగ్ గ్యాప్ ...బాబు చెప్పిన లెక్క!



ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి 58.9 శాతం ఓట్లు రాగా, వైసీపీకి 33.56 శాతం మాత్రమే వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. 2024తో పోలిస్తే కూటమి ఓటు షేర్ 3.6 శాతం పెరగగా, వైసీపీకి 6.25 శాతం తగ్గిందని తెలిపారు. ఇరు పక్షాల మధ్య ఓట్ల వ్యత్యాసం 25.34 శాతానికి చేరిందని వివరించారు. మరోవైపు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది.ఏపీలో మూడు పార్టీలతో అధికార టీడీపీ కూటమి ఉంది. విపక్షంలో వైసీపీ ఒక్కటే ప్రతిపక్షంగా ఉంది. ఈ రెండు పార్టీల మధ్య ఓటు షేర్ గ్యాప్ 2024లో చూస్తే దాదాపుగా 15 శాతంగా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అది కాస్తా పాతిక శాతంగా మారింది అని చంద్రబాబు అంకెలు లెక్కలతో సహా మొత్తం వివరించారు. ప్రస్తుతం లోకల్ బాడీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కూటమి వైసీపీల మధ్య 25 శాతం ఓటు షేర్ తేడా ఉందని వివరించారు. ఒక విధంగా చూస్తే ఇది అతి పెద్ద తేడానే. వైసీపీ బలం కూడా 2024 తో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో బాగా తగ్గిపోయింది అని బాబు తనదైన విశ్లేషణ చేశారు.

ఎన్డీఏ బలం ఇదే :

ఏపీలో కూటమి పరిపాలన రెండున్నర ఏళ్ళకు చేరువ కావస్తున్న నేపథ్యంలో ఎన్డీయే బలం మరింతగా పెరిగింది అని బాబు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాల మీద ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పట్టణాలు, పరిషత్ ఎన్నికల్లో కూటమి మొత్తంగా 58.9 ఓట్ల శాతాన్ని సాధించిందని అన్నారు. అదే 2024 ఎన్నికల్లో చూస్తే కూటమికి వచ్చిన ఓటు షేర్ 55.3 శాతం అని చెప్పారు. అలా చూసుకుంటే స్థానిక ఎన్నికల నాటికి ఎన్డీఏకు 3.6 శాతం ఓట్లు పెరిగాయని అన్నారు.

వైసీపీ తగ్గింది :

ఇక లోకల్ బాడీ ఎన్నికల్లో మొత్తంగా చూస్తే 33.56 శాతం ఓటు షేర్ మాత్రమే వైసీపీకి దక్కింది అని బాబు చెప్పారు. ఇదే వైసీపీకి 2024 ఎన్నికలలో 39.81 శాతం ఓటు షేర్ వచ్చిందని అన్నారు. అలా 2024 తో పోలిస్తే వైసీపీకి 6.25 శాతం ఓట్లు తగ్గాయని బాబు లెక్క ఎప్పారు. అలా చూస్తే టోటల్ గా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి వైసీపీకి మధ్య 25.34 శాతం మేర భారీ గ్యాప్ ఉందని తేల్చారు. ఇక పట్టణాలలో చూస్తే ఎన్డీఏ ఓట్ షేర్ 59.9 శాతంగా ఉంటే వైసీపీ ఓటు షేర్ 34.3 శాతంగా ఉందని అన్నారు. ఇక్కడ ఫలితాలు చూస్తే ఎన్డీఏ స్ట్రైక్ రేట్ 94 శాతం అని చెప్పారు. 40 శాతం కాదు అని అది దాదాపుగా 34 శాతానికి పడిపోయింది అని అంటున్నారు. రెండున్నరేళ్ళ కాలంలో వైసీపీ

పరిషత్తు ఎన్నికల్లో :

అదే విధంగా పరిషత్తు ఎన్నికల్లో చూస్తే జడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ ఓట్ షేర్ 57.6 శాతంగా ఉంటే వైసీపీ 39.7 శాతంగా ఉందని అన్నారు. అలా ఎన్డీఏ స్ట్రైక్ రేట్ 87.5 శాతంగా వచ్చిందని చెప్పారు. అలాగే పట్టణాల్లో 25.60 శాతం పల్లెల్లో 17.9 శాతం మేర కూటమికి వైసీపీకి మధ్య ఓట్ల శాతంలో తేడా ఉందని అన్నారు. అలాగే ఎంపీటీసీల ఎన్నికల్లో చూస్తే 9818 స్థానాలకు గానూ కూటమి 7803 స్థానాలు దక్కాయని బాబు చెప్పుకొచ్చారు. అలా రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మండల అధ్యక్ష స్థానాలను కూటమి గెలుచుకునే అవకాశం ఉందని అన్నారు. ఏపీలో 28 జెడ్పీ పీఠాలలో వైసీపీ ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే గెలుచుకుందని మిగిలిన చోట కూటమే ఆధిపత్యం గా ఉందని బాబు విశ్లేషించారు.

వైసీపీకి భారీ లోటు :

బాబు చెప్పిన లెక్క ప్రకారం చూస్తే ఏపీలో వైసీపీకి ఓటు షేర్ వైసీపీ ఓటు షేర్ ఆరు శాతం తగ్గడం అన్నది కూటమి ప్రభుత్వం విజయంగా చెబుతున్నారు. అలాగే కూటమికి దాదాపుగా అదనంగా మరో నాలుగు శాతం ఓటు షేర్ పెరిగింది అని అంటున్నారు. ఈ లెక్కన పాతిక శాతం బిగ్ గ్యాప్ తో కూటమి వైసీపీ మధ్య ఏపీలో రాజకీయ పోరు సాగుతోంది అన్నది కూటమి వైపు నుంచి వినిపిస్తున్న మాట. అయితే తమకు నామినేషన్లు వేసుకునే చాన్స్ ఇవ్వలేదని ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రిగ్గింగ్ అని వైసీపీ అంటోంది. మరి కూటమి బలం పెరిగిందా వైసీపీ తగ్గిందా అంటే అందుబాటులో ఒక్క ఓట్ల లెక్కలు ఇవే చెబుతున్నాయి. సో ఇప్పటికి అయితే కూటమి బాహుబలిగా మారింది అనే మూడు పార్టీల నేతలు గట్టిగా చెబుతున్నారు.

100 శాతం స్ట్రయిక్ రేట్.. కోటంరెడ్డి ఆశలు నెరవేరుతాయా?!



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటిరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మంత్రి పీఠంపై ఆశ ఉంది. గత వైసీపీ హయాంలో ఆయన మంత్రి పీఠం దక్కించు కునేందుకు శత విధాల ప్రయత్నించారు. కానీ, జగన్ అవకాశం ఇవ్వలేదు. సామాజిక న్యాయం పేరుతో ఆయన కొత్తగా ఎన్నికైన వారికి.. అప్పటికప్పుడు పార్టీ తీర్థం పుచ్చు కున్నవారికి అవకాశం ఇచ్చారు. ఇదే చాలా మంది నాయకులకు ఆగ్రహం తెప్పించింది. ఫలితంగా వారంతా బయటకు వచ్చారు. ఇలా వచ్చిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి టీడీపీ కండువా కప్పుకొన్నారు. వాస్తవానికి కోటంరెడ్డి రాజకీయ ప్రవేశం చేసిన నాటి నుంచి .. అంటే, కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి కూడా టీడీపీకి వ్యతిరేకంగానే రాజకీయాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తర్వాత ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే 2019-24 మధ్య వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. తనకు మంత్రి పదవి కావాలంటూ.. మీడియా ముందే చెప్పారు. అయినా.. జగన్ వినలేదు. ఆ తర్వాత రెండున్నరేళ్లకు మంత్రి వర్గ ప్రక్షాళన చేశారు. అప్పుడైనా తనకు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని కోరారు. అప్పుడు కూడా ఛాన్స్ చిక్కలేదు. ఈ కారణంగానే కోటంరెడ్డి వైసీపీని వీడి బయటకు వచ్చారు. ఇక, ఆ తర్వాత.. టీడీపీ టికెట్‌పై నెల్లూరు రూరల్ స్థానం నుంచే గత ఎన్నికల్లో విజయం దక్కించు కున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కనుసన్నల్లో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలోనూ.. ప్రభుత్వం తరపున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం లోనూ ముందున్నానని ఆయన చెబుతున్నారు. ఇక, స్థానికంగా ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా.. ప్రజలను కలుసుకుంటూ.. వారి సమస్యలు కూడా వింటున్నారు.

కట్ చేస్తే..

తాజాగా జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను పూర్తిస్థాయిలో గెలిపించినట్టు తాజాగా కోటంరెడ్డి చెప్పుకొచ్చారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని అన్ని ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పూర్తిగా టీడీపీ వశ మయ్యాయన్నారు. తన నియోజకవర్గం పూర్తిగా టీడీపీకి కంచుకోటగా మారిందన్నారు. ప్రెస్‌మీట్ అనంతరం.. ఆఫ్‌ది రికార్డుగా మీడియా మిత్రులు.. --మీరు ఏం ఆశిస్తున్నారు?-- అని ప్రశ్నించగా.. తాను కొత్తగా చెప్పేది లేదంటూ..గతంలో తన మనసులో ఉన్న విషయాన్నే ఆయన చెప్పుకొచ్చారు. సో.. కోటంరెడ్డి మంత్రి పదవిని ఆశిస్తున్నారన్నది స్పష్టమైంది. మరి చంద్రబాబు ఏం చేస్తారో చూడాలి. కానీ, ప్రస్తుతం మంత్రి వర్గంలో నెల్లూరు జిల్లా నుంచి ఆనం రామ నారాయణరెడ్డి, పొంగూరు నారాయణలు ఉన్నారు.

ఏపీలో వరుస ఎన్నికలు...

విజయవాడ, నవంబర్ 9,

ఏపీలో వరసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పటికే ముగిశాయి. దీంతో ప్రభుత్వం మిగతా పంచాయతీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభమైంది. ఈ మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. ఈ ఎన్నికలపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ అధికారులు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను కూడా ఇవ్వడం జరిగింది.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందడి నెలకొంది. ముందు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా.. తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. వీటికి సంబంధించిన ఫలితాలు కూడా వచ్చేశాయ్. దీంతో మిగిలిన ఎన్నికలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ని ఖరారు అయింది. ఇక ప్రాథమి వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఈ ఎలక్షన్‌ని ఒకే విడతలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఎ.బాబు శనివారం జిల్లా సహకార అధికారులకు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను జారీ చేశారు.అలాగే ఈ ఎలక్షన్ పనుల్లో ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం సహించేది లేదని కమిషనర్ తెలిపారు. కిందిస్థాయి అధికారులకు, ఎంప్లాయీస్‌కి ఎన్నికల నిర్వహిణతో పాటు చట్టపరంగా ఉన్న నిబంధనలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాదు ఆదేశాలు అందిన పది రోజుల్లోగా వెంటనే సంబంధిత కార్యాచరణపై రిపోర్ట్ అందించాలని తెలియజేశారు. దీంతోపాటు రైతు సేవా కేంద్రాల వారీగా ప్రాథమిక ఓటర్ల లిస్ట్‌లను రెడీ చేసి, 'ఈ-పీఏసీఎస్ ఈఆర్‌పీ' పోర్టల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఓటర్లకు అనుకూలంగా ఉండే పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ముందుగానే అంచనాకు రావాలని సూచించడం జరిగింది.ఈ కోపరేటివ్ సోసైటీ ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. కాబట్టి దీనికి తగ్గట్టుగా బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, ప్రింటింగ్ ప్రెస్‌ల లభ్యతపై ముందస్తు ప్లాన్ చేసుకోవాలని కమిషన్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించి, చట్టపరమైన విషయాలపై పట్టున్న అధికారులను నియమించాలని చెప్పారు. దీంతోపాటు పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని, ఇతర శాఖల ఉద్యోగుల వివరాలను సేకరించాలని కూడా సూచించారు. ఎన్నికల నిర్వహణకయ్యే ఖర్చులను అంచనా వేయాలని అలాగే శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించాలని సంబంధిత మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. ఆ ఎన్నికలు వచ్చే నెల మొదటి వారంలోనే పూర్తి కానున్నాయి.

గ్రామాల్లో సందడి

రాష్ట్రంలో 13 వేల 219 పంచాయతీలకు పోలింగ్, కౌంటింగ్ నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. ఈ నెల 13వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌2ని అధికారికంగా రిలీజ్ చేయనున్నట్టు రాజుజ ప్రకటించింది. దీంతో మళ్లీ పొలిటికల్ హీట్ ఎక్కింది.పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో జరగనున్నాయి. ఈ మేరకు నవంబర్ 13న మొదటి దశ, 16న రెండో దశ, 19వ తేదీన మూడో దశకు నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. తొలివిడతలో భాగంగా నోటిఫికేషన్ 13న విడుదలైతే.. నవంబర్ 17వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. నవంబర్

26న పోలింగ్ నిర్వహించి.. ఫలితాలను వెల్లడించడం జరుగుతుంది. రెండో విడతలో భాగంగా 16న నోటిఫికేషన్ రిలీజ్ చేస్తారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 20. ఇక నవంబర్ 29న పోలింగ్, ఫలితాలు వెల్లడిస్తారు. అలాగే మూడో విడత నోటిఫికేషన్ 19న విడుదల కాగా.. నవంబర్ 23 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. ఫైనల్ పోలింగ్, ఫలితాలను డిసెంబర్ 2వ తేదీన వెల్లడించడం జరుగుతుంది.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు చాలా కీలకంగానే ఉంటాయి. గ్రామాల్లో ఈ ఎన్నికల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తికరంగా ఉంటారు. ఈ పంచాయతీ ఎన్నికలు అధికారికంగా పార్టీల గుర్తులపై జరగకపోయినా.. కూటమి, వైసీపీ మద్దతుదారుల మధ్యే పోటీ తీవ్రంగా ఉంటుంది. రాష్ట్రంలో కొత్త గవర్నమెంట్ ఏర్పాటైన తర్వాత జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో అధికార, ప్రతిపక్షాలకు ఇవి అత్యంత కీలకం కానున్నాయి. మొత్తానికి పల్లె పోరుకు సిద్ధమైంది.

పరిషత్- లెక్క తేలింది.. ఫైనల్ ఫలితం ఇదే!



ఏపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తుది ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 582 జడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ 406 గెలుచుకోగా, వైసీపీ 76, జనసేన 73 స్థానాలు సాధించాయి. ఎంపీటీసీ ఫలితాల్లోనూ టీడీపీ 4,806 స్థానాలతో ముందంజలో నిలిచింది.

ఏపీలో ఈ నెల 5న జరిగిన మండల, జిల్లా పరిషత్ ఎన్నికల తుది ఫలితాలను ఆదివారం రాత్రి.. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. సుమారు రెండు రోజుల పాటు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం జరిగింది. దాదాపు అన్ని జిల్లాల్లోనూ పూర్తయినా.. మురసు తుఫాను ప్రభావిత జిల్లాల్లో మాత్రం కొంత ఆలస్యంగా ఓటింగ్ జరగడం.. అలానే కౌంటింగ్ విషయంలోనూ అధికారులు ఆచితూచి వ్యవహరించారు.దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం వంటి మురసు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో ఆదివారం రాత్రి 7 గంటల సమయానికి ఈ ప్రక్రియను పూర్తి చేసినట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక, ఇవే తుది ఫలితాలుగా పేర్కొంది. ఈ మేరకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తుది ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేయడం గమనార్హం.

జిల్లా పరిషత్‌లో ఎవరెవరికి ఎన్ని?

జిల్లా పరిషత్ స్థానాలు: 582
టీడీపీకి దక్కినవి: 406
వైసీపీ సొంతం చేసుకున్నవి: 76
జనసేన గెలుచుకున్నవి: 73
బీజేపీ గెలిచినవి: 6
సీపీఎం పార్టీ: 1
ఇండిపెండెంట్లు: 6

మండల పరిషత్‌లో ఏ పార్టీకి ఎలా..?

రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలు: 7768

టీడీపీ సొంతం చేసుకున్నవి 4,806
వైసీపీ దక్కించుకున్నవి : 1711
జనసేన గెలిచినవి: 938
బీజేపీ హవా: 117
కాంగ్రెస్ : 9
సీపీఎం: 15

మారిన ఫలితం..

తుది లెక్కింపునకు.. గతంలో అంటే శనివారం లెక్కిస్తున్న సమయంలో వచ్చిన ఫలితానికి మధ్య వ్యత్యాసం కనిపించింది. బాపట్ల జిల్లా చీరాలలో కాంగ్రెస్ పార్టీ 10 ఎంపీటీసీ స్థానాలను సొంతం చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. కానీ, తుది ఫలితం వచ్చే సరికి 9 స్థానాలకే పరిమితం అయింది. అలానే.. బీజేపీ మండల పరిషత్‌లో 125 స్థానాలు గెలుచుకున్నట్టు ఫలితాలు వచ్చినా.. తుది ఫలితం 8 స్థానాలు వైసీపీకి సొంతమయ్యాయి. ఇక, జనసేన, వైసీపీలలోనూ ఈ మార్పులు స్వల్పంగా కనిపించాయి. మొత్తంగా తుది ఫలితం వచ్చే సరికి.. కూటమి ఐక్యంగా సాధించిన సీట్లతో పోల్చి తే వైసీపీ తెల్లబోయిందనే చెప్పాలి.

నగరాలు.. పట్టణాల్లో..

స్థానిక మునిసిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు ముగియడం, అలానే తాజాగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు కూడా ముగియడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కోడ్ ను ఎత్తి వేసింది. నగరాలు, పట్టణాల్లో యధావిధిగా ప్రభుత్వ అధికారు ల ఆదేశాల మేరకు కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అయితే.. ఈ నెల 15 నుంచి గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాలతో సరిహద్దులు ఉండే పట్టణ ప్రాంతాలు, నగర ప్రాంతాల్లోని కొన్ని చోట్ల ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. కాగా.. డిసెంబరు 3వ తేదీ వరకు గ్రామ పంచాయతీ సమరం జరగనుంది.

లోకేశ్ ఆదేశాలతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు

కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని... ఇందులో భాగంగానే వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గుంటూరు జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు ములాఖత్ ద్వారా పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం దుష్ట సంప్రదాయాలకు తెరతీసిందని అంబటి విమర్శించారు. "ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బస్సులో నుంచి వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్‌ను కిందకు ఎందుకు దించారు? ఓ చిన్న ఘటనను అడ్డంపెట్టుకుని కేసు నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. ఎలాగైనా సరే అప్పిరెడ్డిని జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో లోకేశ్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కుట్ర పన్నారు" అని అంబటి ఆరోపించారు.చురుగ్గా పనిచేస్తున్న వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని జైళ్లకు పంపే కుట్రలు జరుగుతున్నాయని, అయితే ఇలాంటి చర్యలకు పార్టీ నేతలు ఎవరూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సు తరలింపు వివాదంలో విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో నవంబర్ 6న పోలీసులు అప్పిరెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

ప్రజల తీర్పును గౌరవిస్తాం.. బాధ్యతగా పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయంపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హర్షం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంపై రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని కేశినేని చిన్ని అన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తల సమన్వయంతోనే ఈ భారీ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు. విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ముగిశాయని చెప్పారు.కొన్ని స్థానాల్లో ఫలితాల గురించి మాట్లాడుతూ... "నాలుగు ఓట్ల తేడాతో ఒక ఎంపీటీసీ స్థానాన్ని కోల్పోయాం. మరో స్థానంలో కేవలం ఎనిమిది ఓట్ల తేడాతో ఓటమి చెందాం. స్వల్ప తేడాతో ఓడినా ప్రజల తీర్పును గౌరవించాం" అని ఎంపీ పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

టెస్ట్ క్రికెట్‌లో ముష్ఫికర్ రహీం చరిత్ర.. తొలి బంగ్లా ఆటగాడిగా అరుదైన ఘనత

- టెస్టుల్లో 7000 పరుగులు పూర్తి చేసిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్
- వెస్టిండీస్‌తో రెండో టెస్టులో ఈ అరుదైన మైలురాయిని అందుకున్న ముష్ఫికర్
- బంగ్లా తరఫున 5000, 6000 పరుగులు కూడా మొదట పూర్తి చేసింది ఇతనే
- 107 టెస్టులతో బంగ్లా తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగానూ రికార్డు



బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్-బ్యాటర్ ముష్ఫికర్ రహీం టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో 7000 పరుగులు పూర్తి చేసిన తొలి బంగ్లాదేశ్ క్రికెటర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వెస్టిండీస్‌తో సిల్హెట్ వేదికగా ఈరోజు ముగిసిన రెండో టెస్టు మ్యాచ్‌లో ముష్ఫికర్ ఈ మైలురాయిని చేరుకున్నాడు.

రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టుకు దూరంగా ఉన్న 39 ఏళ్ల ముష్ఫికర్, రెండో టెస్టులో బరిలోకి దిగాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అతను 7000 పరుగుల మార్క్‌కు 43 పరుగుల దూరంలో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 34 పరుగులు చేసి అవుటయ్యాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో, మ్యాచ్ ఐదో రోజు ఆటలో భాగంగా రోస్టన్ చేజ్ బౌలింగ్‌లో ఒక సింగిల్ తీసి 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఈ చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 49 పరుగులు చేసి అతను నాటౌట్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగుల లక్ష్య ఛేదనలో 184/4 స్కోరు వద్ద ఉండగా, వెలుతురు మందగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.బంగ్లాదేశ్ తరఫున టెస్టుల్లో 5000, 6000 పరుగుల మైలురాళ్లను కూడా తొలుత అందుకున్నది ముష్ఫికర్ రహీమే కావడం విశేషం. ప్రస్తుతం 7000 పరుగులతో అగ్రస్థానంలో ఉన్న అతను, రెండో స్థానంలో ఉన్న మోమినుల్ హక్ (5293) కంటే 1747 పరుగులు, ఇప్పటికే రిటైరైన తమీమ్ ఇక్బాల్ (5134) కంటే 1906 పరుగులు అధిక్యంలో కొనసాగుతున్నాడు.2005లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌పై టెస్టు అరంగేట్రం చేసిన ముష్ఫికర్ రహీం, బంగ్లాదేశ్ తరఫున అత్యధిక టెస్టులు ఆడిన ఆటగాడిగానూ రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు 107 టెస్టులు ఆడిన అతను, దేశం తరఫున 100 టెస్టులు పూర్తి చేసిన ఏకైక ఆటగాడు. ఇప్పటికే వన్డే, టీ20 ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన ముష్ఫికర్, కేవలం టెస్ట్ క్రికెట్‌లో మాత్రమే బంగ్లాదేశ్‌కు తన సేవలు అందిస్తున్నాడు.

ఒకవైపు గాయాలు.. మరోవైపు భారత్ జోరు.. కివీస్‌కు కఠిన పరీక్ష!

2-0తో ఆధిక్యంలో గిల్ సేన.. సిరీస్ విజయం కోసం భారత్ ఆరాటం

గాయాలతో కివీస్ బౌలింగ్ బలహీనం

ఫెర్గూసన్, టిక్నర్ జట్టుకు దూరం

భారత పేసర్లే కివీస్‌కు ప్రధాన ముప్పు

బ్యాటింగ్‌లో రాణించాల్సిన టీమిండియా



న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే వరుసగా రెండు వన్డేల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో ఉన్న భారత జట్టు.. మంగళవారం జరిగే మూడో వన్డేలోనూ విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగనున్న ఈ పోరులో ఆతిథ్య న్యూజిలాండ్‌కు మాత్రం చావోరేవో పరిస్థితి. ఈ మ్యాచ్‌లో ఓడితే సిరీస్ చేజారినట్లే. మరోవైపు కీలక ఆటగాళ్ల గాయాలతో కివీస్ సతమతమవుతోంది. ఈ పరిస్థితుల్లో సొంతగడ్డపై భారత్‌ను అడ్డుకోవడం శాంట్నర్ సేనకు పెద్ద సవాలే. ఈ సిరీస్‌లో భారత బౌలర్లే ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. పేస్ దళం ధాటికి కివీస్ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. తొలి వన్డేలో 185 పరుగులకే కట్టడి కాగా.. రెండో మ్యాచ్‌లో 134 పరుగులకే కుప్పకూలింది. ముఖ్యంగా రెండో వన్డేలో గుర్నూర్ బ్రార్ 30 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అన్షుల్ కాంబోజ్, అక్షర్ పటేల్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బకొట్టారు. ఈసారి కూడా ఇదే జోరు కొనసాగించాలని భారత్ భావిస్తోంది. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్ విభాగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. రెండో వన్డేలో డారిల్ మిచెల్ (55), కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (31) మినహా మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. టాప్ ఆర్డర్ విఫలమవుతుండటంతో మిడిలార్డర్‌పై భారం పెరుగుతోంది. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్ ఈ మ్యాచ్‌లో బాధ్యత తీసుకోవాల్సి ఉంది. అయితే కివీస్‌కు మరో పెద్ద సమస్య గాయాలు. కుడి కాలి కండరాల గాయంతో సీనియర్ పేసర్ లాకీ ఫెర్గూసన్ చివరి రెండు వన్డేలకు దూరమయ్యాడు. రెండో మ్యాచ్‌లో హెల్మెట్‌కు బంతి తగలడంతో బ్లెయిర్ టిక్నర్ కూడా తదుపరి రెండు మ్యాచ్‌లు ఆడటం లేదు. అతడికి ఏడు రోజుల విశ్రాంతి తప్పనిసరి. దాంతో క్రిస్టియన్ క్లార్క్‌ను జట్టులోకి తీసుకున్నారు. దీంతో న్యూజిలాండ్ బౌలింగ్ విభాగం అనుభవలేమితో ఇబ్బంది పడే అవకాశముంది.

భారత్ కూడా బ్యాటింగ్‌లో మెరుగుపడాల్సిన అవసరం ఉంది. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ 74 పరుగులతో జట్టుకు అండగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో మాత్రం టాప్ ఆర్డర్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఒక దశలో 113 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను కేఎల్ రాహుల్ అజేయంగా 26 పరుగులు చేసి ఆదుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే సమయానికి డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండటంతో విజయం దక్కింది. ఈసారి బ్యాటర్లు సమష్టిగా రాణిస్తే భారత్‌కు తిరుగుండదు.

సొంతగడ్డపై ఆడుతున్న న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. టీ20 సిరీస్‌ను 2-3తో కోల్పోయిన కివీస్.. వన్డే సిరీస్‌లోనూ పరాభవం ఎదురుకాకుండా పోరాడాల్సిన పరిస్థితి. భారత బౌలర్ల జోరుకు కివీస్ బ్యాటర్లు అడ్డుకట్ట వేస్తారా? లేక గిల్ సేన మరో విజయంతో సిరీస్‌ను చేజిక్కించుకుంటుందా? అన్నది ఆసక్తికరం. మరోవైపు తొలి రెండు మ్యాచ్‌లకు అంతరాయం కలిగించిన వరుణుడు.. మూడో వన్డేకు సైతం ఆటంకం సృష్టించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ అంచనాలు తెలియజేస్తున్నాయి.

మ్యాచ్ వివరాలు..

మ్యాచ్: భారత్ - న్యూజిలాండ్ మూడో వన్డే
తేదీ: నవంబర్ 10, మంగళవారం
సమయం: ఉదయం 7.30 గంటలకు (భారత కాలమానం)
వేదిక: సెడ్డన్ పార్క్, హామిల్టన్
ప్రత్యక్ష ప్రసారం: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్
లైవ్ స్ట్రీమింగ్: సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్

టైమ్ మెషీన్ లోకి వెళ్లొచ్చాడా.. 'రుక్మిణి' కోసం నితిన్ స్టన్నింగ్ లుక్!

నాని సమర్పణలో నితిన్ హీరోగా నటిస్తున్న 'అలియాస్ రుక్మిణి' నుంచి కొత్త ప్రమోషనల్ వీడియో విడుదలైంది. ఇందులో పదేళ్లు వెనక్కి వెళ్లిన కాలేజ్ కుర్రాడి లుక్‌లో నితిన్ కనిపించి ఆశ్చర్యపరిచాడు. మురళీ కాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ జీవితంలోని రెండు దశలను చూపించనున్నారు. దీప్తి గంట నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 4న విడుదల కానుంది.హీరో నితిన్ ఈమధ్య డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలను లైన్ లో పెడుతూ వస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని సమర్పణలో నటిస్తున్న నెక్ట్స్ మూవీ అలియాస్ రుక్మిణి. దండోరా ఫేమ్ మురళీ కాంత్ దేవసోత్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ ఒక ఇంట్రెస్టింగ్ ప్రమోషనల్ వీడియోను విడుదల చేశారు. అందులో నితిన్ లుక్ చూసి నెటిజన్లతో పాటు మూవీ లవర్స్ కూడా కాస్త





ఆశ్చర్యపోతున్నారు.ఈ వీడియోను డిజైన్ చేసిన విధానం కూడా డిఫరెంట్ గానే ఉంది. హీరోయిన్ ఆఫియా సయ్యద్, డైరెక్టర్ మురళీ కాంత్ ఇద్దరూ కృష్ణ పాత్ర పాత రోజుల గురించి సరదాగా మాట్లాడుకుంటూ కనిపిస్తారు. పదేళ్ల క్రితం కృష్ణ ఎలా ఉండేవాడో చూడాలని ఉందంటూ హీరోయిన్ అడగ్గానే, నితిన్ సడన్ గా స్క్రీన్ పైకి ఎంట్రీ ఇస్తాడు. ఆ లుక్ చూడగానే హీరోయిన్ నిజంగానే షాక్ అయిపోయి, ఏదైనా టైమ్ మెషీన్ వాడి వచ్చావా అంటూ కామెంట్ చేస్తుంది.నిజంగానే ఇందులో నితిన్ మేకోవర్ చాలా ఫ్రెష్ గా కనిపిస్తోంది. పదేళ్లు వెనక్కి వెళ్లి కాలేజ్ కుర్రాడిలా చాలా యంగ్ గా మారిపోయాడు. నార్మల్ గా ఇలాంటి లుక్స్ ట్రై చేసినప్పుడు మేకప్ ఎక్కువై కొందరికి ఆర్టిఫిషియల్ గా అనిపిస్తుంటుంది. కానీ ఇందులో నితిన్ హెయిర్ స్టైల్, లైట్ మీసకట్టు, పక్కింటి కుర్రాడిలాంటి అమాయకత్వం చాలా నేచురల్ గా కుదిరాయి. కథలో ఈ యంగ్ ఫేజ్ చాలా కీలకంగా ఉండబోతోందని అర్థమవుతుంది.సినిమాలో కృష్ణ లైఫ్ లో రెండు వేర్వేరు దశలు ఉంటాయని ఈ వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చారు. గతంలో కోర్టు బ్యాక్‌డ్రాప్‌లో కాస్త సీరియస్ గా కనిపించిన నితిన్, దానికి ముందు కాలేజీ రోజుల్లో ఎలా ఉన్నాడనేది ఈ కొత్త లుక్ ద్వారా పరిచయం చేశారు. చివర్లో రిలీజ్ చేసిన పోస్టర్ లో క్లాస్ రూమ్ లో కూర్చున్న స్టూడెంట్ గా నితిన్ బాడీ లాంగ్వేజ్ కూడా క్యారెక్టర్ మూడ్‌కు పక్కాగా సింక్ అయినట్లు కనిపిస్తోంది.

దీప్తి గంట నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్ కి నాని సమర్పకుడిగా వ్యవహరిస్తుండటంతో మొదటి నుంచి మంచి పాజిటివ్ వైబ్ ఉంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ ఆడియన్స్ నుంచి డీసెంట్ రెస్పాన్స్ అందుకున్నాయి. కంటెంట్ బేస్డ్ కథలకు నాని బ్రాండ్ తోడైతే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ప్రమోషన్ల విషయంలో కూడా నార్మల్ అప్‌డేట్స్ లా కాకుండా ఇలాంటి కొత్త కాన్సెప్ట్‌లతో రావడం సినిమాకి మంచి బజ్ తీసుకొస్తోంది. డిసెంబర్ 4న ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నితిన్ కెరీర్ లో రొటీన్ కమర్షియల్ ఫార్ములాను పక్కనపెట్టి చేసిన ప్రయోగం లాగా ఇది కనిపిస్తోంది. పదేళ్ల కుర్రాడిలా కనిపించే ఈ లుక్ తో పాటు సినిమాలో కంటెంట్ ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. సరైన పబ్లిసిటీతో జనాల్లోకి తీసుకెళ్లగలిగితే డిసెంబర్ 4న బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ ఒక మంచి చాయిస్ అయ్యే అవకాశముంది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965